జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 03 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 26 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , చైత్ర మాసము , తిథి: త్రయోదశి - 06:58:20 వరకు నక్షత్రంపూర్వఫల్గుణి - 15:21:17 వరకు కరణంతైతిల - 06:58:20 వరకు, గర - 19:00:31 వరకు పక్షంశుక్ల యోగంగణ్డ - 15:40:18 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

**అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు**

హైదరాబాద్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): ఈ నెలాఖరు నుంచి స్కూళ్లకు సెలవులు ప్రారంభం కానున్నాయి. నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ

మిగతా1 2లో..

## పర్సెంటేజీల ప్రకారమే సినిమాల ప్రదర్శన

**నేటి నుంచే పర్సెంటేజీ విధానం అమలు**

**23 సింగిల్‌స్క్రీన్ థియేటర్ యాజమాన్యాల ప్రకటన**

హైదరాబాద్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): తెలంగాణ ఎగ్జిబిటర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. మల్టీప్లెక్స్ తరహాలో పర్సంటేజీ విధానంలోనే సినిమాలను ప్రదర్శించాలని

మిగతా 2లో..



# అమరావతికి ఆమోదముద్ర

## రాజ్యసభలోనూ ఏకగ్రీవం

### బిల్లును రాష్ట్రపతికి పంపనున్న కేంద్రం

### రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదల

న్యూఢిల్లీ,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు రాజ్యసభలో గురువారం ఆమోదం పొందడంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మన్

మిగతా 2లో..

# సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

- 2047 విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకెళుతున్న సీఎం
- తుమ్మలూరు గ్రామసభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
- రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా గ్రామసభలు
- సభల్లో సీఎం రేవంత్ సందేశం విడుదల



రంగారెడ్డి,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే గ్రామసభ ముఖ్య ఉద్దేశం అని సిఎస్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను

మిగతా 12లో..



## ఫ్యూచర్ సిటీలో పనులు పరిశీలించిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): కేరళలో ఎన్నికల ప్రచారం ముగించుకుని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, ఫ్యూచర్ సిటీపై దృష్టి సారించారు. గరువారం అధికారులతో కలసి ఆయన ఫ్యూచర్ సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫ్యూచర్ సిటీలో ఎఫ్‌సిడిఎ కార్యాలయం, స్కిల్స్ యూనివర్సిటీ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. సిఎం వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. కె. రామకృష్ణారావు తదితరులు ఉన్నారు.

## అమరావతికి మా సంపూర్ణ మద్దతు

- కాలేశ్వరం ప్రాజెక్టుకు పైసా ఇవ్వకున్నా కట్టాం
- తెలంగాణకు 12 ఏళ్లుగా సాయం చేయని కేంద్రం
- రాజ్యసభలో వద్దిరాజు, కేఆర్ సురేశ్ రెడ్డి

న్యూఢిల్లీ,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): రాజధాని అమరావతికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆ పార్టీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. అమరావతి బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాలేశ్వరం అని అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు రుణాలతో కాలేశ్వరం కట్టామని వివరించారు. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా కాలేశ్వరం నిర్మించామని చెప్పుకొచ్చారు. కాలేశ్వరంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలను

మిగతా 2లో..

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

- కేసీఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం
- ఎటిఎంలా ప్రాజెక్టును వాడుకున్న కేసీఆర్
- ఐదు మండలాలపై ఆనాడు నోరు మెదపని కేసీఆర్
- అవినీతిపై కేసీఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్
- రాజ్యసభలో సురేశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

మిగతా 2లో..

## చికెన్ బంద్‌తో దిగివచ్చిన పౌల్ట్రీలు

- డిమాండ్లు అంగీకరించినట్లు ట్రేడర్స్ వెల్లడి
- చికెన్ షాపులకు 40 మార్జిన్ ఇస్తున్నాం
- కొందరు కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నారు
- బ్రాయిలర్ ఇంటిగ్రేషన్ కో ఆర్డనేషన్ కమిటీ వెల్లడి



వరంగల్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): చికెన్ సెంటర్ల బంద్ విజయవంతమైంది. బంద్ దెబ్బకు పౌల్ట్రీ కంపెనీలు దిగివచ్చాయి. బర్డ్ ధరను రూ.185 నుంచి రూ.125కి తగ్గించాయి. చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఇచ్చే మార్జిన్‌ను గతంలో మాదిరిగానే కిలోకు రూ.15, ఆ పైన మార్జిన్ ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. దీనితో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చికెన్ సెంటర్ల నిర్వా హకులు బంద్‌ను విరమించుకోవాలని

మిగతా 12లో..



## కమిషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

**ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరుపై కేటీఆర్ విమర్శలు**

హైదరాబాద్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు వత్తాసు పలకడమేనా ప్రజా పాలనా..అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. టెస్కోకు

మిగతా 2లో..

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

- అయిన వారి కోసం.. కార్మికుల పొట్ట కొడతారా?
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కవిత

హైదరాబాద్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు.

మిగతా 12లో..

## సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు

**మరో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగుల అరెస్ట్**

ఖమ్మం,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): సత్తుపల్లి సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసుకు సంబంధించి మరో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ కేసులో సీఆర్‌వోలు ఓర్సు కృప, మంద శ్రీహరిబాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను

మిగతా 12లో..

# భూభారతి పోర్టల్ ఆవిష్కరణ

### అక్రమాలకు ఇక చెక్ : పొంగులేటి

### నెలాఖరుకు రెండోవిడత ఇందిరమ్మఇళ్లు

### పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక

### మంత్రి పొంగులేటి స్పష్టీకరణ



రంగారెడ్డి,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన 'సమీకృత భూభారతి' పోర్టల్‌ను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం విఠాయిపల్లిలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రభుత్వమిది అని అన్నారు. ఈ నెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం

మిగతా 12లో..

# పార్లమెంట్ సాక్షిగా అబద్ధాలు

- ఏడు మండలాల అప్పగింత బీజేపీ పుణ్యమే
- వికృతత్వాన్ని బయటపెట్టుకున్న కిషన్ రెడ్డి
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు
- కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి
- పార్టీ శ్రేణులకు హరీష్ రావు పిలుపు



హైదరాబాద్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. రాజ్యసభలో కిషన్ రెడ్డి పచ్చి అబద్ధాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయట పెట్టుకున్నారని ఆరోపించారు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు.. తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహమని అన్నారు. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా

మిగతా 2లో..



## ట్రాఫిక్ జంఝాటంపై పోలీసుల సర్వే

### వ్యక్తిగత వాహనాల వల్లనే ట్రాఫిక్ రద్దీ

### గ్రూప్ ప్రయాణాలతో రద్దీ తగ్గుతుందని వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): ఐటీ హబ్ పరిధిలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని అరికట్టే వ్యూహంలో భాగంగా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఆదేశాల మేరకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు

మిగతా 12లో..

# సంపాదకీయం

## జగన్.. చపలచిత్త రాజకీయాలు!

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని అన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉ ందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం.. దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసనమండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకు రావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుట్టుముడుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లుగానే భావించాలి. వర్తమాన రాజకీయాలలో జగన్ తనవికృత రాజకీయ మేథను ప్రదర్శించి మరొకరు సాటిరారని ప్రచారం చేసుకున్నారు. ఇలాంటి రాజకీయ నేతల వల్ల ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ మేలు జరగదు. ఫక్తు ఫ్యూడల్ వ్యవస్థకు పునాదిగా జగన్ రాజకీయ ఆలోచనలు అద్దం పడుతున్నాయి.

# అమరావతికి ఆమోదముద్ర



మొదటిపేజీ తరువాయి..

సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా ఎపి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. 'ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు'కు రాజ్యసభ ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందగా, ఇప్పటికే లోక్‌సభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిన విషయం తెలిసిందే. దీంతో పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా చట్టబద్ధత పొందనుంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో ఉన్న అనిశ్చితి తొలగిపోవడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రాజ్యసభలో ఈ బిల్లుపై జరిగిన చర్చ అనంతరం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సమాధానం ఇచ్చారు. ఏపీ రాజధాని అంశంపై ఉన్న అస్పష్టత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధప్రదేశ్ ప్రజలకు శుభాభినందనలు తెలిపారు. ఇక, రాజ్యసభ విజిటర్స్ గ్యాలరీలో ఈ చర్చను వీక్షించిన ఏపీ మంత్రి నారా లోకేష్, ఇతర ఎంపీలు బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆనందాన్ని పంచుకున్నారు. 'జై అమరావతి' నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కౌగిలించుకుని, బిల్లు పై ఆయన చక్కగా మాట్లాడారని అభినందించారు. మొత్తంగా, అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ, రాజ్యసభలు ఏకగ్రీవంగా ఆమోదించడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఎంసీ, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, బీఆర్ఎస్, జేడీ(యూ), శివసేన మద్దతు ఇచ్చాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. 17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లు పాస్ కావడంతో రాజధాని అమరావతిలో సంబరాలు మిన్నంటాయి. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాజధాని ప్రాంత రైతులు పాలాభిషేకం చేశారు.

దాంతో ఆ ప్రాంతంలోని ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాజధాని అమరావతి బిల్లును ఇటీవల కేంద్రానికి పంపారు. ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందడంతో.. రాజ్యసభకు పంపారు. ఈ బిల్లుపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. అనంతరం ఈ బిల్లు ఆమోదం పొందింది. ఉభయ సభలు ఆమోదం పొందడంతో.. ఈ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం కోసం రాష్ట్రపతి భవన్‌కు పంపనున్నారు.

## అమరావతికి మా సంపూర్ణ మద్దతు

మొదటిపేజీ తరువాయి..

రికార్డుల నుంచి తొలగించాలన్నారు. విభజన హామీలను కేంద్రం నెరవేర్చలేదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి మాట్లాడుతూ.. అమరావతికి గతంలోనే కేసీఆర్ మద్దతు తెలిపారన్నారు. అమరుల త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే తెలంగాణను నెంబర్‌వన్‌గా నిలబెట్టామన్నారు. ప్రాంతాల వారీగా వేరైనా అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారని వెల్లడించారు. కనీసం చర్చ లేకుండా 7 మండలాలను ఏపీలో కలిపారని.. విభజన తీరుపై బీజేపీ తరచూ విమర్శలు చేస్తోందని అన్నారు. తల్లిని చంపి బిడ్డను తీశారన్నట్లు



మాట్లాడారని సురేశ్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం అంటే ఒక డ్యాం.. ప్రాజెక్ట్ మాత్రమే కాదని ఎంపీ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం అని తెలిపారు. పైసా ఇవ్వకపోయినా కాళేశ్వరం కట్టామన్నారు. అయినా కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ రూ.లక్ష కోట్లు పోయాయని మాట్లాడారని చెప్పారు. సీఆర్ పాటిల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని.. తెలంగాణ ప్రజలకు కేంద్ర మంత్రి పాటిల్ క్షమాపణ చెప్పాలని ఎంపీ సురేశ్ రెడ్డి డిమాండ్ చేశారు. కాళేశ్వరంలో కూలిన రెండు పిల్లర్లను 300 కోట్లతో బాగు చేయవచ్చన్నారు. కేసీఆర్ చేసిన పోరాటం వల్లే తెలంగాణ సాకారమైందని సురేశ్‌రెడ్డి అన్నారు. ప్రాంతాలుగా వేరవుదాం.. అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారు. ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు చర్చ జరగలేదు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అనేక సార్లు అన్నారు. ఏపీ విభజన బిల్లును పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదు. కేంద్రం సహకరించకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందుతోంది. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

మొదటిపేజీ తరువాయి..

చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాళేశ్వరం వల్ల ఉ గయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెల్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

## పార్లమెంట్ సాక్షిగా అబద్ధాలు

మొదటిపేజీ తరువాయి..

ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు. కాళేశ్వరం పై రేవంత్ చేస్తున్న దుష్ప్రచారాన్ని వల్లెవేస్తూ పార్లమెంట్‌లో విషం కక్కుతారా? నాడు కాళేశ్వరంపై ప్రశంసలు కురిపించి, నేడు రాజకీయ లబ్ది కోసం అబద్దాలా? తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తూ.. తెలంగాణ గొంతు కోస్తారా? అంటూ ప్రశ్నించారు. ఈ పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర ఉందని పేర్కొన్నారు. చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారని వెల్లడించారు. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బిజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యమని స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్దమా? 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్దమా? . మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్దమా? ఏది అబద్దం కిషన్ రెడ్డి? అంటు నిలదీశారు. పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం. వచ్చేందుకు మీకు దమ్ముందా? అంటూ సవాల్ విసిరారు. క్యాబినెట్ మంత్రిగా ఉండి, ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనమని వ్యాఖ్యనించారు. గతంలో బీజేపీ ప్రభుత్వ పెద్దలే నితిన్ గడ్కరీ నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్దం అంటారా? అవివేకం అంటారా ? చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా' (చాప్టర్ 8) రిపోర్ట్ ప్రకారం.. 2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం, 2023 నాటికి ఏకంగా 2.2 కోట్ల ఎకరాలకు పెరిగిందని, దీనికి ప్రధాన కారణం కేసీఆర్ నిర్మించిన 'కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ పథకాలే ' అని వెల్లడించడం మీ కళ్ళకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని, తెలంగాణకు నిధులు కేటాయించాలని ఎంపీ సురేశ్ రెడ్డి ఎంతో హుందాగా బాధ్యతగా మాట్లాడిన దాన్ని సమర్థించకపోగా ఉల్టా బాధ్యత మరిచి వ్యర్థ రాజకీయ ప్రేలాపనలకు పాల్పడ్డాడని హరీశ్‌రావు విమరించారు. 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి తెలంగాణ వాదాన్ని రిప్రెజెంట్ చేయకుండా సప్రెస్ చేస్తుండటం సిగ్గుచేటని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

మొదటిపేజీ తరువాయి..

ఇష్టపికే ఆదేశాలు ఇచ్చింది. ఎండలు దంచికొడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చే వార్త చెప్పింది. వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉ ంచుకొని స్కూళ్లకు సెలవులను అధికారులు ముందుగానే ప్రకటించారు. విద్యాశాఖ తాజా ప్రకటన ప్రకారం.. తెలంగాణలోని స్కూళ్లకు ఈ ఏడాది ఏకంగా 48 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు ఈ సెలవులు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం జూన్ 12న తిరిగి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. సెలవులు ప్రారంభమయ్యే లోపు సిలబస్ పూర్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వం పాఠశాలల యాజమాన్యాలకు సూచించింది. అవసరమైతే విద్యాపరంగా ఎలాంటి అంతరాయం లేకుండా వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించవచ్చని తెలిపింది.

## పర్సెంటేజీల ప్రకారమే సినిమాల ప్రదర్శన

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్‌లోని 23 సింగిల్‌స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు నిర్ణయించాయి. ఏప్రిల్ 3 నుంచి ఇది అమల్లోకి రానుంది. ఎగ్జిబిటర్లకు రెవెన్యూ షేర్ ఇలా.. సినిమా ప్రదర్శితమైన తొలివారం 60 శాతం, రెండోవారం 50 శాతం, మూడోవారం 40 శాతం. ఈ మేరకు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రకటన విడుదల చేసింది. 23 మంది ఎగ్జిబిటర్లు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఇటీవల సంప్రదించి.. తెలంగాణలోని పలువురు అగ్ర శ్రేణి డిస్ట్రిబ్యూటర్లతో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి థియేటర్లు ముఖ్యమైన ప్రదేశాల్లో ఉన్న ప్రీమియం థియేటర్లని, వాటిలో ప్రేక్షకులకు అన్ని సౌకర్యాలున్నాయని, అయితే ఈ థియేటర్ల నిర్వహణకు చాలా ఖర్చవుతోందన్నారు. ప్రస్తుత అద్దె విధానంతో వారు మనుగడ సాగించలేకపోతున్నామని తెలిపారు. పర్సంటేజీ ప్రాతిపదికన సినిమాలను ప్రదర్శిస్తామన్న తమ ప్రపోజల్‌ను డిస్ట్రిబ్యూటర్లు అంగీకరించారని చెప్పారు. శశిధర్ రెడ్డి మాత్రమే నిర్మాతలు, ఇతర భాగస్వాములతో మరింత చర్చించి, ఆ తర్వాత అభిప్రాయం చెబుతామన్నారని పేర్కొన్నారు. ఇకపై తెలంగాణలోని అన్ని సింగిల్ స్క్రీన్‌లలో సినిమాలను కేవలం శాతం ప్రాతిపదికనే ప్రదర్శిస్తామని, ఇది విడతల వారీగా జరుగుతుందని ఎగ్జిబిటర్లు తెలిపారని ఫిల్మ్ ఛాంబర్ ప్రకటనలో పేర్కొంది. మార్చి 11న బెంగళూరులో జరిగిన దక్షిణ భారత ఎగ్జిబిటర్ల సమావేశం లోనూ దీనిపై ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. మన తెలుగు రాష్ట్రాలు మినహా దేశంలోని అన్ని రాష్ట్రాల సింగిల్ స్క్రీన్‌లు పర్సంటేజీ విధానాన్ని మాత్రమే అనుసరిస్తున్నాయి. సింగిల్ స్క్రీన్‌ల మనుగడ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని డిస్ట్రిబ్యూటర్లు, సినీ నిర్మాతలకు ఫిల్మ్ ఛాంబర్ తెలిపింది. రెంటల్ విధానానికి బదులు పర్సంటేజీ విధానంలో సినిమాల ప్రదర్శన కోసం ఎప్పటి నుంచో ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు 23 థియేటర్ల యాజమాన్యాలు ముందడుగు వేశాయి.

## కమీషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

మొదటిపేజీ తరువాయి..

విద్యాశాఖ షాక్ అని ఓ ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనాన్ని ఎక్స్‌లో కేటీఆర్ ట్యాగ్ చేస్తూ రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టెస్కోకు ఆర్డర్లు రద్దు చేసి ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి చేనేత సంఘాల కార్మికుల పొట్ట కొడుతుందని.. ఇది ప్రజా ప్రభుత్వమా.. లేక 'ప్రైవేట్' లిమిటెడ్ కంపెనీయా..? అని మండిపడ్డారు. రూ. 105 కోట్ల విలువ గల స్కూల్ యూనిఫామ్ ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. సంక్షేమ శాఖ నుండి టెస్కోకు దక్కాల్సిన రూ. 200 కోట్ల దుస్తులు, దుప్పట్ల ఆర్డర్ ఇంకా ఇవ్వకపోవడం వెనుక కారణం ఏంటి..? అని అడిగారు. కాంగ్రెస్ దండుపాళ్యం ముఠా కమీషన్లు దండుకోవాలనే యావలో ప్రైవేట్ వ్యక్తులకు ఆర్డర్లు ఇస్తున్నదని ధ్వజమెత్తారు. నేతన్నల ఉసురు పోసుకుంటున్న కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.



## యువకుడిపై గంజాయి బ్యాచ్ దాడి

హైదరాబాద్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): మైలార్‌దేవ్‌పల్లిలో గంజాయి గ్యాంగ్ ఆగడాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి. స్థానికంగా ఉంటున్న వారి పట్ల ఈ గ్యాంగ్ అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు దాడులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తోంది. తాజాగా మరోసారి రెచ్చిపోయిన గంజాయి గ్యాంగ్ ఓ యువకుడిపై విచాక్షణారహితంగా దాడి చేసింది. శాస్త్రీపురంలో ఫహాద్ అనే యువకుడిపై కత్తులు, రాడ్స్‌తో దాడి చేసింది గంజాయి బ్యాచ్. తీవ్రంగా గాయపడిన ఫహాద్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. స్థానికులు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. అయితే యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పాతకక్షల నేపథ్యంలో ఫహాద్‌పై ఈ గ్యాంగ్ దాడి చేసినట్లు తెలుస్తోంది. షానవాజ్, షాబాజ్‌తో పాటు మరో ముగ్గురు దాడి చేసినట్లు పోలీస్ స్టేషన్‌లో యువకుడి కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. దీంతో హత్యాయత్నం కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. యువకుడిపై గంజాయి బ్యాచ్ దాడి ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది.

# దక్షిణ కొరియా బౌద్ధ బృందం

- మంత్రి వివేక్ వెంకటస్వామితో భేటీ
- ధమ్మ యాత్రకు మద్దతుపై మంత్రికి బౌద్ధ ప్రతినిధుల కృతజ్ఞతలు





**మంచిర్యాల, 2, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సచివాలయంలో కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామిని దక్షిణ కొరియా బౌద్ధ కౌన్సిల్ ప్రతినిధి బృందం గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో బౌద్ధ విలువలు, గౌతమ బుద్ధుని బోధనలను విస్తరించేందుకు మంత్రి అందిస్తున్న నిరంతర మద్దతుకు ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఇటీవల నిర్వహించిన 'ధమ్మ యాత్ర'కు ఆయన అందించిన ప్రోత్సాహాన్ని ప్రశంసించారు. కర్ణాటకలోని కలబుర్గి నుంచి ప్రారంభమైన ఈ ధమ్మ యాత్ర నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో ముగిసి, ఆధ్యాత్మిక--సాంస్కృతిక యాత్రగా నిలిచిందని తెలిపారు.ప్రసిద్ధ నటుడు గగన్ మాలిక్ నాయకత్వంలో వచ్చిన ఈ ప్రతినిధి బృందంలో ఇంటర్నేషనల్ ఇంటర్‌చేంజ్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ (ఐఐడీఏ) అధ్యక్షుడు యోంగ్‌జో మున్, జనరల్ మేనేజర్ గ్యుహ్వా కాంగ్, ఎడ్యుకేషన్ ప్రెసిడెంట్ సుజియాంగ్ మున్, కాస్మెటిక్స్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి కియుం మీ హాన్, మానవ హక్కుల అధ్యక్షురాలు మి క్యుంగ్ పార్క్, కార్యదర్శి వోన్ సియోప్ కిమ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లు, గృహ జ్యోతి

- కరెంట్ బిల్ మాఫీకయి దరఖాస్తులు
- ఖానాపూర్ మండలంలో సురైన గ్రామసభలు





**ఖానాపూర్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక గ్రామసభలు ఖానాపూర్ మండలం గురువారం నుండి సురయ్యాయి మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, మండల అభివృద్ధి కార్య ప్రభాకర్ రావు తో కలిసి మండలంలోని సింగపూర్, రాజుర గ్రామాల్లో ఈ గ్రామసభలు నిర్వహించారు . అయితే పాల్గొన్న ప్రజలు ప్రధానంగా పెన్షన్లు, గృహజ్యోతి కరెంట్ బిల్ మాఫీ ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తులు పెద్ద మొత్తంలో ఎంపీ ఓ సి హెచ్ రత్నాకర్ రావు సింగపూర్ గ్రామ సభలో మాట్లాడుతూ గతంలో జరిగిన గ్రామసభలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోకపోవడంతో వారికి ఈ సంక్షేమ పథకం అందలేదని ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లతా శంకర్ , గ్రామ పంచాయతీ కార్యదర్శి వివో, సభ్యులు గ్రామ అభివృద్ధి కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

శోభాయాత్రలో పాల్గొన్న - ఎమ్మెల్యే





**నెరడిగొండ ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన శోభాయాత్రలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. సామాన్య ప్రజలతో కలిసి కూర్చుని ఆయన భోజనం చేయడం అందరినీ ఆకట్టుకుంది.

**సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం :** హనుమాన్ జయంతి వేడుకలను, అన్నదాన కార్యక్రమాన్ని తమ భుజాల మీద వేసుకొని విజయవంతం చేసిన సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి మరియు వార్డు సభ్యులను గ్రామ ప్రజలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో భక్తిభావం వెల్లివిరిసేలా ఉత్సవాలను నిర్వహించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జెడ్పిటిసి గడ్డం భీమ్ రెడ్డి, నాయకులు ప్రతాప్ సింగ్, డాక్టర్ జహీర్, షామా లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు వి.సాయికిరణ్, ఎన్ రవి, జి సంతోష్, ఆరేపల్లి రమణయ్య, బ్రహ్మం సంభు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా రక్తదానం

విగ్రహ ఏర్పాటు, పాఠ్యాంశాల్లో చేర్పు చేయాలని బీసీ నాయకుల డిమాండ్





**మంచిర్యాల, 2,ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు గురువారం రక్తదానం కార్యక్రమాన్ని నిర్వహించి రక్తదానం చేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని జనని బ్లడ్ బ్యాంకులో ఈ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు రామగిరి రాజన్న చారి, వేముల అశోక్ రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, 18వ శతాబ్దంలోనే బహుజనుల ఆధిపత్యాన్ని ప్రతిపాదిస్తూ కాకతీయులపై తిరుగుబాటు చేసి సంస్థానాన్ని స్వాధీనం చేసుకున్న మహా పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకుని రిజర్వేషన్ల సాధన దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. 33 సంస్థానాలపై తిరుగుబాటు చేసి 33 సంవత్సరాలు పరిపాలించిన గొప్ప యోధుడిని స్మరించుకోవడం బీసీల బాధ్యత అని పేర్కొన్నారు.

అలాగే మంచిర్యాల జిల్లా కేంద్రంలో కూడా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను త్వరగా పరిష్కరించాలి

మంచిర్యాల మేయర్, కమిషనర్‌లకు వినతిపత్రం



**మంచిర్యాల,2, ఏప్రిల్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు మున్సిపల్ కార్మికుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు దేవి సత్యం ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కమిషనర్ జి అన్వేష్ ను కలిసి కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జనవరి నెలలో సంక్రాంతి పండుగకు ముందు ఇవ్వాల్సిన సబ్బులు, నూనెలు, చెప్పులు, బట్టలు ఈ సంవత్సరం నాలుగు నెలలు గడిచినా ఇప్పటివరకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు అవసరమైన ఈ ప్రాథమిక వస్తువులను వెంటనే మంజూరు చేసి ఏప్రిల్ 10వ తేదీ లోపు అందరికీ పంపిణీ చేయాలని కోరారు. అలాగే గత ఏడు నెలలుగా కార్మికుల వేతనాల నుంచి ఈపీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కట్ అవుతున్నప్పటికీ సంబంధిత ఖాతాల్లో జమ కావడం లేదన్నారు. దీని వల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని, కట్ చేసిన మొత్తాలను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని అధికారులను కోరారు. గత 25 సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో మంచిర్యాల మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకొచ్చిన కార్మికుల్లో కొంతమంది అనారోగ్యానికి గురై, వయస్సు పైబడడంతో విధులు నిర్వహించ లేకపోతున్నారని తెలిపారు. అలాంటి కార్మికుల కుటుంబ సభ్యులు గత పది సంవత్సరాలుగా వారి స్థానంలో పనిచేస్తున్నందున, వారిని అధికారికంగా విధుల్లోకి తీసుకొని వారి పేర్లు నమోదు చేసి ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రంలో కోరారు.అదనంగా ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని కార్మికులను ప్రతిరోజు ఒక గంట ముందుగా పంపించాలని, తలకు టవల్ అంద జేయడంతో పాటు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి నరసయ్య, ఆవునూరి గోపాల్, కోకిల శ్రీనివాస్, చిట్యాల శంకరయ్య, రామస్వామి, మోకాన సత్తయ్య, నరసయ్య, మల్లేష్, జాగాటి శ్రీనివాస్, లింగంపల్లి సత్తయ్య, రాజం, రవి, మాడుగుల నవీన్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ఒకే భవనంలో రెండు కార్యాలయాలు!



**మంచిర్యాలరూరల్ ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా లక్షట్ పేట్ మండలంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంతో పాటుగా పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్ కార్యాలయాలు ఒకే భవనంలో కొనసాగుతున్నాయి.రెండు శాఖల కార్యకలాపాలు ఒకే చోట నిర్వహించడం వల్ల ప్రజలు,సిబ్బంది తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారు.భవనం ఇరుకుగా ఉండటంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు కూర్చోవడానికి సరైన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.రోజువారీగా రిజిస్ట్రేషన్ పనుల కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు రావడంతో కార్యాలయం వద్ద రద్దీ పెరుగుతోంది.అయితే వేచి ఉండేందుకు కుర్చీలు,చల్లని తాగునీరు,షెల్టర్ వంటి సదుపాయాలు లేకపోవడంతో కొంతమంది బయట నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది.వృద్ధులు, మహిళలు మరింత ఇబ్బంది పడుతున్నారు. ఇక అదే భవనంలో కొనసాగుతున్న పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్ కార్యాలయానికి విధుల నిమిత్తం వచ్చే ఇంజనీర్లు, సిబ్బంది కూడా కూర్చోవడానికి,నిలబడడానికి తగిన స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు.ఫైళ్లు నిర్వహించడానికి కూడా సరైన గది లేకపోవడం వల్ల కార్యాలయ పనితీరు ప్రభావితమవుతోందని వారు పేర్కొంటున్నారు. ఒకే భవనంలో రెండు శాఖలు పనిచేయడం వల్ల ప్రజల రాకపోకలు పెరిగి గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భద్రతా పరంగా కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈనేపథ్యంలో జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు స్పందించి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మరియు పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్ కార్యాలయాలకు వేర్వేరు స్వంత భవనాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# గూడెం గుట్టలో భక్తుల సందడి



**దండేపల్లి, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం గుట్టపై వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం గురువారం భక్తులతో కిక్కిరిసింది. చైత్ర పౌర్ణమి పురస్కరించుకుని వివిధ జిల్లాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

**178 జంటల సత్యనారాయణ వ్రతాలు :**
ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సుమారు 178 జంటలు శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. దూరం ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ పరిసరాల్లో వంటలు చేసుకుని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు..

**భక్తులకు విస్తృత ఏర్పాట్లు :**
భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కార్యనిర్వహణాధికారి (జూ) సంకటాల శ్రీనివాస్ పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.దర్శనం కోసం గంటల తరబడి వేచి చూడకుండా క్రమపద్ధతిలో క్యూలైన్లను ఏర్పాటు చేశారు.ఎండ తీవ్రత దృష్ట్యా చల్లని తాగునీరు, వాహనాల పార్కింగ్ నియంత్రణ చర్యలు చేపట్టారు. భక్తులకు లడ్డు, పులిహోర ప్రసాదాలను అందుబాటులో ఉంచారు.దేవస్థానం తరపున భక్తులందరికీ ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ?ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్చకులు, ఆలయ సిబ్బంది విధులు నిర్వహించగా, భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకున్నారు.

# జనం వద్దకే అధికారి బోరిగాం గల్లీలో ఎమ్మార్వో పర్యటన





- పారిశుద్ధ కార్మికుడికి ఘన సత్కారం

**నేరడిగొండ ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :**
నేరడిగొండ మండలంలోని బోరిగాం గ్రామంలో గురువారం ఎంఆర్‌ఓ ఖలీమ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై అధికారులతో కలిసి సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్య, పారిశుధ్యం, తాగునీరు, వీధుల పరిస్థితి, విద్యుత్ సంబంధిత సమస్యలు తదితర అంశాలపై గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంఆర్‌ఓ ఖలీమ్ గ్రామసభకే పరిమితం కాకుండా స్వయంగా గ్రామంలోని ప్రతి గల్లీలో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని గ్రామస్తులు తెలిపారు. దీనిపై స్పందించిన ఎంఆర్‌ఓ తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించిన ఎంఆర్‌ఓ ఖలీమ్ అసహనం వ్యక్తం చేశారు. డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని పంచాయతీ కార్యదర్శి మనోహర్, సర్పంచ్ రాథోడ్ వినేష్‌లకు సూచించారు. గ్రామ పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కృషి చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ సిద్దు సేవలను ఎంఆర్‌ఓ ప్రత్యేకంగా కొనియాడారు. ప్రతిరోజూ గ్రామ పరిశుభ్రత కోసం కష్టపడుతున్న ఆయన సేవలను గుర్తిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. నిబద్ధతతో పనిచేసే సిబ్బందిని గుర్తించి ప్రోత్సహించడం అవసరమని ఈ సందర్భంగా ఎంఆర్‌ఓ తెలిపారు. గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్ మాట్లాడుతూ గ్రామసభలో ప్రజలు తెలిపిన సమస్యలను నమోదు చేసుకున్నామని, వాటిని దశల వారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఓ పోషన్న, భూమన్న, ఆశా కార్యకర్త కమల, విద్యుత్ శాఖ లైన్మెన్ ముజ్జు, గ్రామ యువకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**మంచిర్యాల, 2 ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అమ్మ గార్డెన్, మంజునాథ హిల్స్ రోడ్ నంబర్--1లో సీనియర్ సిటిజన్స్, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ వ్యాయామ శాలలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో భక్తులు భక్తి శ్రద్ధలతో మొక్కులు పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ వ్యాయామ శాల నిర్వాహకుడు, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు జెట్టి మురహరి, సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, సీనియర్ వెటరన్ క్రీడాకారుడు పప్పు నారాయణ, విశ్రాంత ఉద్యోగులు ఆర్. రాజన్న, ఆది రాజయ్య, మదరవేనా మల్లేష్, గుజ్జ శంకర్, ముత్యాల రాజమల్లు, గుజ్జ మల్లేష్, రమేష్ (మాజీ ఎస్ అండ్ పీసీ ఇన్స్పెక్టర్) తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ జయంతి





**ఆదిలాబాద్, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :** శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక చోటా పార్కులో లాఫ్టర్ యోగ గురువు శ్రీమతి మధు సింగ్లా ఆధ్వర్యంలో లాఫ్టర్ యోగా సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ హనుమాన్ చాలీసా పఠనం మరియు భజన, హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ జనగం దినకర్ గారు మరియు లాఫ్టర్ యోగ సభ్యులు శ్రీమతి జ్యోతి వైద్య, శిల్పా, పూజ, జయశ్రీ, అనుపమ, శ్రీదేవి, మీనా, సాక్షి , విజయలక్ష్మి, జ్యోత్స్న, పల్లవి, తదితరులు పాల్గొన్నారు. లాఫింగ్ యోగ కేవలం యోగకే పరిమితం కాకుండా ముఖ్యమైన పండుగలను మరియు స్వాతంత్ర దినోత్సవ, గణతంత్ర దినోత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటామని ఈ సందర్భంగా లాఫ్టర్ యోగ గురువు శ్రీమతి మధు సింగ్ల గారు తెలియజేశారు.


# సావర్గంలో ఉచిత వైద్య శిబిరం



**నెరడిగొండ, ఏప్రిల్ 02 : (ప్రజాజ్యోతి) :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న సవర్గావ్ సబ్ సెంటర్లో గురువారం రోజున గ్రామ సభ మరియు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సద్దాం రోగులను పరీక్షించి తగిన సలహాలు, సూచనలు అందించారు. హెల్త్ ఎడ్యుకేటర్ (హెచ్ ఈ ఓ) పవార్ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్ మాట్లాడుతూ.. గ్రామస్తులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సౌందర్య, అంగన్‌వాడీ టీచర్ శకుంతల, ఆశా కార్యకర్త గౌరీ బాయి మరియు హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

- పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 2, (ప్రజాజ్యోతి) :** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ, పీడిత వర్గాల కొరకు పోరాటాలు చేసిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఇటువంటి మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, బిసి, మైనారిటీల సంక్షేమ అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, డీఈవో భోజన్న, పలువురు కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి -భద్రతపై ఎస్పీ దృష్టి

## - హన్వాడ గ్రామసభలో అవగాహన కార్యక్రమం



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి బ్యూరో) :** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో గురువారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ దరావత్ జానకి హాజరై గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాభివృద్ధి, ప్రజా భద్రత, నేర నియంత్రణ మరియు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, గ్రామాల్లో నేరాల నివారణకు సీసీ కెమెరాల ఏర్పాటు కీలకమని పేర్కొన్నారు. గ్రామ ప్రవేశ ద్వారాలు, ప్రధాన రహదారులు మరియు ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, రేస్ డ్రైవింగ్, ఓవర్ లోడ్, రాంగ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను నివారించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరిస్తూ, డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత మాదకద్రవ్యాలు మరియు మద్యపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీ.డీ నరసింహ, ఎంఆర్వో కిష్టయ్య నాయక్, హన్వాడ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, డిప్యూటీ ఎంఆర్వో వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ సుధాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్, గ్రామ కార్యదర్శి, పాలక వర్గ సభ్యులు మరియు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బోర్‌కు రిపేర్ చేపిస్తున్న కొత్తపేట కురుమూర్తి

## 13వ వార్డు మెంబెర్



**కొల్లాపూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి :** పెంటవెల్లి మండలం గ్రామపంచాయతీ 13వ వార్డు నెంబర్ కొత్తపేట కురుమూర్తి సాయిబాబా గౌడ్ ఇంటిదగ్గర ఉన్న చేతి బోరింగ్ పనిచేయకపోతే సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ ఆదేశానుసారం 13వ వార్డు మెంబర్ కొత్తపేట కురుమూర్తి దగ్గర ఉండి గ్రామపంచాయతీ సిబ్బందితో చేతిపంపు బోరింగ్ ను రిపేర్ చేయించడం జరిగింది. వేసవి కాలంలో చేతి పంపును రిపేరు చేయించినందుకు సర్పంచ్ చిట్టెమ్మకు వార్డ్ నెంబర్ కురుమూర్తికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది అయ్యగారు నాగేష్, శివ, బాలపీరుతదితరులు పాల్గొన్నారు.

# అక్షర భవిష్యత్తుకు అండగా నిలిచిన ఉపాధ్యాయుడు బాలకృష్ణ (బి కే ఎస్)

## దివ్యాంగ విద్యార్థిని దత్తత



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 02( ప్రజా జ్యోతి) :** నారాయణపేట జిల్లాలో దామరగిద్ద మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందిన దివ్యాంగ విద్యార్థిని అక్షర దీనస్థితిని చూసి చలించిన ఉపాధ్యాయుడు బాలకృష్ణ (బి కే ఎస్), ఆమె విద్యా బాధ్యతలను స్వీకరిస్తూ దత్తత తీసుకున్నారు. పత్రికలలో అక్షర ఎదుర్కొంటున్న కష్టాల గురించి చదివిన ఆయన, వెంటనే స్పందించి ఆమెకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. గురువారం అన్నాసాగర్ గ్రామాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించిన బాలకృష్ణ, అక్షర తల్లిదండ్రులైన వెంకటమ్మ, హనుమంతును కలిసి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా అక్షర కాళ్లకు చెప్పులు తొడిగించి, స్కూల్ బ్యాగ్, పాఠ్యపుస్తకాలు, పెన్నులు అందజేశారు. అక్షర భవిష్యత్తులో ఎంతవరకు చదువుకోవాలని ఆశిస్తే అంతవరకు అయ్యే పూర్తి విద్యా ఖర్చులను తానే భరిస్తానని ప్రకటించారు. బాలకృష్ణ చేసిన ఈ గొప్ప కార్యానికి గుర్తింపుగా గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉషనప్ప, ఉపాధ్యాయుడు ఆలీ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, పంచాయతీ కార్యదర్శి బాలరాజ్ గౌడ్, వార్డు సభ్యులు వడ్ల పరబ్రహ్మం, భీములు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని బాలకృష్ణను అభినందించారు. ఒక విద్యార్థిని భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుడు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అన్నాసాగర్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

# గోల్కొండపై జెండా ఎగరేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## - వనపర్తిలో గౌడల కోసం ఎకరా స్థలంలో సామూహిక భవనం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి):** బహుజన ధీరత్వానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గెరిల్లా యుద్ధ విధానంతో గోల్కొండ కోటపై జెండా ఎగరవేసి, బహుజనుల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి లు హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ నాడు మొఘల్, జమీందారుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి పేదలు, బహుజనుల రక్షకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే వనపర్తి జిల్లా కేంద్రంలో గౌడ సోదరుల సౌకర్యార్థం ఒక ఎకరా స్థలంలో సామూహిక భవనం నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంను సద్వినియోగం చేసుకోవాలి

## : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్





**గద్వాల ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు అందజేస్తున్న సన్నబియాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గంజిపేట రహదారిలో ఉన్న చౌక ధరల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ పథకంలో భాగంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందన్నారు.వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన బియ్యం కోటాను ఇదే నెలలో ఒకేసారి అందచేయడం జరుగుతుందన్నారు. దుకాణం పరిధిలోని తెల్లరేషన్ కార్డులు, అంత్యోదయ కార్డుల వివరాలను కలెక్టర్ సంబంధిత రేషన్ డీలర్ ను అడిగారు.అలాగే పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులకు బయోమెట్రిక్ వేలిముద్ర ద్వారా రేషన్ బియ్యం పంపిణీ పరిశీలించారు.

# ప్రజలకు సంక్షేమ ఫలాలందించేందుకే గ్రామసభలు



- ఒకేరోజు 268 గ్రామపంచాయతీల్లో గ్రామసభలు
- గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి) :** ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడం, గ్రామ అభివృద్ధిపై చర్చించడమే లక్ష్యంగా గ్రామసభలను నిర్వహిస్తున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం ఏదుల మండల గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల వివరాలను అధికారులు గ్రామసభలో చదివి వినిపించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పెన్షన్లు, ఉచిత చీరల పంపిణీ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందు తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏదుల గ్రామంలో 303 మంది రైతులకు రూ.2.77 కోట్ల రుణమాఫీ చేయగా, 1351 రేషన్ కార్డుల్లో 192 కొత్తగా మంజూరు చేసినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 489 మందికి లబ్ధి చేకూరిందన్నారు. 36 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 82 స్వయం సహాయక సంఘాలకు రూ.11.13 లక్షల వడ్డీలేని రుణాలు అందించినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా రూ.480 కోట్ల రుణమాఫీ, 1.75 లక్షల రైతులకు రూ.250 కోట్ల రైతు భరోసా అందించినట్లు వెల్లడించారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**ఏదుల నూతన తహసిల్దార్ కార్యాలయ భవనం ప్రారంభం :** ఏదుల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి కలిసి ప్రారంభించారు. రూ.32 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ భవనం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

# చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- గ్రామసభల్లో సంక్షేమ పథకాలపై అవగాహన - రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి







**గోపాల్ పేట, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి):** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చి అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం జయన్న తిరుమలాపూర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం గత రెండున్నర ఏళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్తులకు వివరించారు. జిల్లాలోని 268 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తూ ప్రజలకు అందిన లబ్ధిని తెలియజేయడమే కాకుండా, ఇంకా అవసరాలను గుర్తించడమే ఉద్దేశమన్నారు. గ్రామంలో 98 మంది రైతులకు రూ.85.63 లక్షల రుణమాఫీ, 364 మందికి రూ.50.82 లక్షల రైతు భరోసా అందించామని తెలిపారు. 36 కొత్త రేషన్ కార్డులు జారీ కాగా, 214 మంది గృహజ్యోతి పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో రూ.480 కోట్లతో రుణమాఫీ, రూ.250 కోట్లతో రైతు భరోసా అమలు చేసినట్లు చెప్పారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు వడ్డీలేని రుణాలు, చీరల పంపిణీ వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పది సంవత్సరాల కిందట బండయ్య గుట్ట దగ్గర

# కళ్యాణ మండపానికి రూ. 3 కోట్ల మంజూరు




- నాటి నుండి నేటి వరకు పూర్తికాని కళ్యాణ మండపం - మళ్లీ ఇప్పుడు పనులు మొదలు
- పెట్టామని మంత్రి జూపల్లి కృష్ణారావు. - మునిసిపల్ పరిధిలో పనిచేస్తున్న
- మున్సిపల్ సిబ్బందికి వేతనాలు లేక ఇబ్బందులు - మురికి కాలువలో ప్రతి రోజు శుభ్రం చేస్తూ
- మనకు పచ్చ దాని శుభోదయంగా - అందిస్తున్న మున్సిపల్ సిబ్బంది
- ప్లాస్టిక్ కవర్లు వాడితే మూగజీవాలకు ప్రజలకు హానికరం
- అదే ప్లాస్టిక్ కవర్ స్థానంలో కొత్త కవర్లను - అందిస్తున్న ప్రజా పాలన ప్రభుత్వం.
- తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టూరిజం పర్యటక పురావత్ సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.





**కొల్లాపూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి :** కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అంబేద్కర్ చౌరస్తా దగ్గర ప్రజా పాలన ప్రజా ప్రణాళిక మునిసిపల్ వార్డు సభ ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం, కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. కొల్లాపూర్ నియోజక వర్గంలోని ఉన్న గ్రామాల రైతులు పంటలు పండిస్తున్న పంటలను వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు చేయాలని ముందు మొక్కజొన్న మద్దతు ధర కనీసం 2.400/ రూపాయలకు చెల్లిస్తూ రైతులు చెల్లించాలని తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు ముందస్తు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి, రైతులకు ఎల్లవేళలా రైతు మార్కెట్ యార్డులో ఎటువంటి ఇబ్బందులు ఆటంకాలు కలగకుండా మార్కెట్ యార్డ్ కవర్లు నెంబర్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశాలు. తదనంతరం అక్కడి నుండి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మున్సిపల్ వార్డుల సభ సమావేశానికి హాజరైన మంత్రి జూపల్లి. మాట్లాడుతూ. కొల్లాపూర్ షాపింగ్ కాంప్లెక్స్ లపై 30 లక్షల ఆదాయం రావాల్సిందిగా ఏడాదికి మూడు లక్షల ఆదాయము వస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులపై అగ్రహం. కొత్తగా టెండర్లు పిలవాలని మునిసిపల్ సభ్యుల తో ఏకాదరువంగా ఆమోదం చెందే విధంగా ప్రపోజల్ చేయాలని మున్సిపల్ శాఖ కాదేశాలు, కొల్లాపూర్ మునిసిపల్ కాంప్లెక్స్‌లో గత కొన్ని ఏళ్ల నుండి షాపులలో వ్యాపారం నడుపుతూ నగర పంచాయతీకి సరైన కిరాయిలు కట్టనందుకు ఆ షాపుల నుండి తొలగించి. మునిసిపల్ కొత్త టెండర్లు పెట్టి వేరే వారికి అవకాశాలు కల్పించాలని సభ్యులతో అందరితో ఏకాగ్రంగా నిర్ణయించాలని మంత్రి జూపల్లి వివరించారు, గత ఏడాది షాపులో నుండి ఎంత కిరాయి వచ్చిందని ప్రశ్నించగా? మూడు లక్షల మాత్రమే వచ్చిందని అధికారులు సమాధానం ఇచ్చారు. వాస్తవానికి 94 శాతం నుండి 30 లక్షల రూపాయలు రావాల్సి ఉండగా కిరాయి మాత్రం కేవలం మూడు లక్షలు మాత్రమే ఏడాదినా వసులు అయ్యాయని అధికారులు చెప్పడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా సోమశిల నుండి కొల్లాపూర్‌కు మంచినీళ్లు సరఫరా విషయంలో మోటర్లు రిపేర్లు ఉన్నందువలన కొత్త మోటార్లను ఆ స్థానంలో నిలిపి కొల్లాపూర్‌కు త్రాగునీరు అందే విధంగా ఏర్పాటు చేయాలని మునిసిపల్ అధికారులకు ఆదేశాలు, అనంతరం సింగోటం నుండి మిషన్ భగీరథ నీళ్లు వచ్చే మంచినీళ్ల విషయాలు కూడా సరైన టైంలో కొల్లాపూర్ కు నీళ్లు అందించాలని వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ కవర్లు వాడడం వలన ప్రజలకు మూగజీవాలకు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు, ప్లాస్టిక్ కవర్లను రోడ్డుపై పడవేసిన కవర్లను తిని పశువులు మరణిస్తున్నందువలన మూగజీవులను చంపడం నేరమని దానికి కారణము ప్లాస్టిక్ కవర్లే అని మాట్లాడారు. ప్లాస్టిక్ కవర్లు స్థానంలో సేమ్ ప్లాస్టిక్ కవర్ మాదిరిగానే కవర్లు ఉంటాయి. వాటిని వాడడం వలన పశువులకు గాని మనుషులకు గానీ ఎలాంటి ఇబ్బందులు లేవని మంత్రి వివరించారు, అనంతరం నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటున్న లబ్ధిదారులకు 600 అడుగుల స్థలంలో ఇండ్లను నిర్మించుకోవాలని అంతకుమించి ఎక్కువగా నిర్మించుకొని ప్రజలు ఇబ్బందులు పడకూడదని వివరించారు, అనంతరం మునిసిపల్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి వేతనాలు లేక వాళ్ళ చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అదేవిధంగా మురికి కాలువలో ప్రతిరోజు శుభ్రం చేస్తూ వారు మనకు పచ్చదనాన్ని శుభోదయం వారికి నేను మరీ మరీ కృతజ్ఞతలుగా తెలియజేస్తున్నాను అని మంత్రి జూపల్లి మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో ఉన్న హౌస్ ఇండ్లు లేక వాటర్ నల్లాలు వాడుకుంటున్న, మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలు మున్సిపల్ కు ప్రతినెల టాక్స్ పూర్వకంగా చెల్లిస్తే. వచ్చే టాక్సీ డబ్బులతో మున్సిపల్ సిబ్బంది వేతనాలు చెల్లించవచ్చని మంత్రి మాట్లాడారు, తదనంతరం 10 సంవత్సరాల కిందట బండయ్య గుట్ట దగ్గర కళ్యాణ మండపానికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు మొదలు పెట్టాను. కానీ ఎలక్షన్లు రావడంతో నేను ఓడిపోయాను, తరువాత కళ్యాణ మండపం పనులు అలాగని ఉన్నాయి. నాటి నుండి నేటి వరకు పూర్తి కాలేదు. మళ్లీ ఆ పనులను ఇప్పుడు మొదలు పెడుతున్నామని మంత్రి వివరించారు. కార్యక్రమంలో. నాగర్ కర్నూల్ జిల్లా అదనపు స్పెషల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డు కౌన్సిలర్లు అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల కల నెరవేర్చే దిశగా పూజ కార్యక్రమం



**అలంపూర్ డివిజన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 02 :** ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమానికి ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమనాద్రి పోతురాజు అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంనందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6.గ్యారెంటిలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళకు అర్హులైన లబ్దిదారుల కోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సహకారంతో పలు లబ్దిదారుల స్థలలో గురువారం భూమిపూజ నిర్వహించిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి పోతురాజు ఈ కార్యక్రమంలో కె.బీచూపల్లి, జీ.వెంకటేశ్వరులు,సిరాజ్ మిర్జా,బోయ హనుమంతు, దొమ్మ బీచూపల్లి, ఈ. తిమ్మప్పగౌడ్, కమ్మరి కృష్ణయ్య,చాకలి బీచూపల్లి, గొల్ల లక్ష్మణ,మంద యోహాను, పబుల్ రాజు,బొట్టుపిల్ల బీచూపల్లి, బి.రాంప్రతాప్ నాయుడు, ప్రవీణ్, కురువ భీమన్న, రేజింతల ఆంజనేయులు, కె.విశ్వనాథ్, జకీర్ పాషా, బి.మహేష్, మంద బాలు, జేసీబీ మధులెట్టి,మిద్దె అయన్న, దేబండ వెంకటేష్, చకలి నాగరాజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శం

- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, న్యాయం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను స్మరించుకోవడం ద్వారా సమాజంలో మంచి విలువలు పెంపొందుతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం అధికారులు, సిబ్బంది కూడా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్. ఎల్. నరసింహ రావు, ఏబీసీడీఓ రవీందర్, డీఎల్పీఓ (ఇంచార్జి )వెంకట్ రెడ్డి, దిశ కమిటీ సభ్యులు బక్క శ్రీనివాస్, బీసీ కుర్మ సంఘం జనరల్ సెక్రటరీ జోయ మల్లేష్, వైద్యులు బిక్షపతి, బీసీ జేఏసీ అధ్యక్షులు, వసతి గృహ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- కౌన్సిలర్ వేముల సంధ్య సాంబయ్య గౌడ్



నర్సంపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) : నర్సంపేట ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసిన 29వ డివిజన్ కౌన్సిలర్ వేముల సంధ్య సాంబయ్య గౌడ్. నర్సంపేట పట్టణంలోని 29వ డివిజన్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 29వ డివిజన్లో ప్రజా పాలన సమావేశం మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేయగా కార్యక్రమంలో కౌన్సిలర్ వేముల సంధ్యా సాంబయ్య గౌడ్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నర్సంపేట నియోజక వర్గంలో శాసన సభ సభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని అర్హులైన ప్రజలు అందిపుచ్చుకోవాలని అందుకు మా సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ పాలనలో ప్రజలకు పథకాలు అందుతున్నాయని రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియల కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, తోకల శ్రీనివాస్, జీజుల కార్తీక్, ఆర్పి లు కక్కర్ల దేవమని, మోడం అనిత ఇందిరమ్మ లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు,

## శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ను ఘనంగా సన్మానించిన ముద్రపోయిన వెంకటేశ్వర్లు

- ముదిరాజ్ మహాసభల మండల అధ్యక్షుడు



రాయపర్తి ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి : శాసనమండలి వైస్ చైర్మన్ మరియు ముదిరాజ్ మహాసభల రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ రాయపర్తి మండల పర్యటనలో భాగంగా గురువారం ముదిరాజ్ మహాసభల మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఇంటికి విచ్చేసి శాలువాలతో చిరు సన్మానాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ముదిరాజ్ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వీరుడు సర్వాయి పాపన్న

- తొలి తెలుగు బహుజన చక్రవర్తి మొగలాయి పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడి వారి రాజ్యాన్ని గడగడలాడించిన వీరుడు సర్వాయి పాపన్న
- గౌడ సంఘం అధ్యక్షులు పెద్దగోని సంపత్



రాయపర్తి ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి : బహుజన వీరుడు తెలంగాణ తొలి బహుజన చక్రవర్తి, తెలంగాణ శివాజీ సర్వార్ పాపారాయుడు అని రాయపర్తి గౌడ సంఘం అధ్యక్షులు పెద్దగోని సంపత్ కొనియాడారు. బహుజనుల రాజ్యం కోసం పోరాడి గోల్కొండ కోటపై జెండా నాటిన వీరుడు సర్వాయి పాపన్న చిరస్మరణీ యుడు అని ఆయన అన్నారు. గురువారం రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద గౌడ కులస్తుల ఆరాధ్య దైవం బహుజనలు నాయకుడు సర్వాయి పాపన్న 316వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి సర్వాయి పాపన్న చిరస్మరణీయుడు అని ఆయనను కొనియాడారు. 1650 సంవత్సరం ఆగస్టు 18న ఆయన జనగామ జిల్లాలోనీ ఇలా షాపురం లో జన్మించినాడు అన్నారు. ఆయన కాలంలో పేద ప్రజలపై జరుగుతున్న అరాచకా లను గుర్తించి ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన ఏకైక వ్యక్తి సర్వాయి పాపన్న అని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు యువకులు సొసైటీ కార్యదర్శి బమ్మెర శ్రీనివాస్ సొసైటీ ఉపాధ్యక్షులు గాజుల కర్ణాకర్ గౌడ్ పెద్దగాని ప్రసాద్ గౌడ్ నారగోని శ్యాం ప్రసాద్ గౌడ్ చేగుంట ప్రభాకర్ గౌడ్ బొమ్మల గోపాలస్వామి గౌడ్ వెంకన్న గౌడ్ శ్రీకాంత్ గౌడ్ మల్లయ్య గౌడ్ బొమ్మల పెద్ద మల్లయ్య గౌడ్ బొమ్మల చిన్న మల్లయ్య గౌడ్ కప్పల సతీష్ గౌడ్ కక్కర్ల శ్రీను గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభకు హాజరైన ఎమ్మెల్యే నాయిని





- ప్రజలవద్దనే పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వం
- ఆర్థిక సంక్షోభంలో కూడా ఆగని సంక్షేమ పథకాలు
- 99 రోజుల ప్రణాళిక ప్రగతి పాలనలో మార్పులు

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02, (ప్రజా జ్యోతి) : ప్రజా పాలన––ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డ్ సభలు జరుగుతున్న నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి 29వ డివిజన్ వార్డ్ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కూడా హాజరయ్యారు. కార్యక్రమం రాష్ట్ర గీతంతో ప్రారంభమైంది. అనంతరం వార్డ్ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే ప్రత్యక్షంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. జి డబ్ల్యూఎంసి పరిధిలో 99 రోజుల ప్రణాళిక ద్వారా చోటు చేసుకుంటున్న అభివృద్ధి, మార్పులను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన సమయంలో రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, గత పాలకుల అప్పులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేస్తోందని చెప్పారు. పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్ కాలం నుంచి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి వరకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి పథకం క్షేత్ర స్థాయిలో అమలు అయ్యేలా పర్యవేక్షణ జరుగుతోందని వివరించారు. మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా దేశంలోనే ప్రత్యేకంగా సన్నబియ్యం పంపిణీ చేపట్టి, పాఠశాలల నుంచి కళాశాలల వరకు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని చెప్పారు. 99 రోజుల ప్రణాళిక ద్వారా నగరంలో మౌలిక వసతులు, సేవల పరంగా గణనీయమైన మార్పులు వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం స్థానికంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్,డివిజన్ అధ్యక్షులు పూర్ణ,నాయకులు విజయ్,శ్వేత,రోషన్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విజ్ఞాన పీఠం అభివృద్ధికి కృషి

### జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ



హనుమకొండ ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) : జానపద, గిరిజన సాహిత్యం పరిశోధనలను సజీవంగా ఉంచుతున్న జానపద గిరిజన విజ్ఞాన పీఠం అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ అన్నారు. ప్రజా పాలనబి ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. గురువారం ఉదయం వరంగల్ హంటర్ రోడ్డు లో ఉన్న జానపద గిరిజన విజ్ఞాన పీఠాన్ని శివాజీ సందర్శించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి డా. గడ్డం వెంకన్న ఆధ్వర్యంలో అధ్యాపకులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీఠాధిపతి వెంకన్న గత మూడు దశాబ్దాలుగా జానపద గిరిజన విజ్ఞాన పీఠం చేస్తున్న పరిశోధనలను, విద్యాత్మక కార్యక్రమాలను వివరించారు. అనేక సంవత్సరాలుగా సేకరించిన వీడియో, ఆడియో టేపులను భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా డిజిటలైజేషన్ చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. అదేవిధంగా జానపద మ్యూజియంలో ఉన్న అరుదైన వస్తువులను కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సుమారు నాలుగు ఎకరాల్లో ఉన్న గిరిజన పీఠంలో పర్యాటకుల కోసం ఓపెన్ ఎయిర్ థియేటర్, శిల్పకళా వేదిక లాంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. మ్యూజియం లో మన పూర్వీకులు వాడిన పనిముట్లు, సంప్రదాయపు పరికరాలను భద్రపరిచేలా ప్రభుత్వం నుండి సహాయం చెయ్యాలని వెంకన్న విజ్ఞప్తి చేశారు. అనంతరం పర్యాటక శాఖ అధికారి శివాజీ మాట్లాడుతూ ఇక్కడ పర్యాటకులకు ఆకర్షించే మ్యూజియం ఉందని,దీనిని మరింత అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తే పర్యాటకులు పెరుగుతారని అన్నారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా గిరిజన విజ్ఞాన పీఠం అభివృద్ధికి పర్యాటక శాఖ తరపున కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం సిబ్బంది డా. వంశీ,పీఠం జూనియర్ అసిస్టెంట్ అమీర్ అలీ ఖాన్,అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసని సురేష్, డాక్టర్ చురేపల్లి రవికుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, వీడియో గ్రాఫర్ డాక్టర్ గంప సతీష్,జూనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, బుక్ బేరర్ సునంద, సిబ్బంది ఆంజనేయులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గవిచర్ల ప్రగతి బాట...ఎమ్మెల్యే రేవూరి ఆశయాల వేట..!







- ఉత్సాహంగా సాగిన 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' గ్రామ సభ
- ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులకు ఎమ్మెల్యే కీలక ఆదేశాలు..
- రైతు వేదికలో రైతుల కష్టాలను విన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

సంగెం, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) : మండలంలోని గవిచర్ల గ్రామంలో గురువారం రోజున "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా స్థానిక రైతు వేదికలో స్థానిక సర్పంచ్ భాషిపాక సదయ్య ఆధ్వర్యంలో రైతు వేదికలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుండి వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే,ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు,అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా చూడటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం రైతు వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామంలో పెండింగ్లో ఉన్న డ్రైనేజీ మరియు రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలన తుది దశలో ఉందని,ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలు,ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్ కుమార్,ఎంపిడిఓ రవీందర్,ఏ.ఓ.జగదీశ్వర్,ఎపిఎం.అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు చోళ్లేటి మాదవరెడ్డి,కంధగట్ల నరహరి,అచ్చ నాగరాజు,జగన్నాధాచారి,పత్తిపాక రమేష్,గ్రామ నాయకులు,వివిధ శాఖల సిబ్బంది గవిచర్ల గ్రామ ప్రజలు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరిపించిన వారిపై
# కఠిన చర్యలు తప్పవు





- మండల తహశీల్దార్ తోట రవీందర్

మంగపేట ఏప్రిల్ 02 ప్రజాజ్యోతి : ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగపేట మండలంలోని కమలాపురం, మంగపేట, బోరు నర్సాపురం గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశాలలో భాగంగా కమలాపురం గ్రామంలో మండల తహశీల్దార్ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంగపేట మండలంలో బాల్య వివాహాలను తగ్గించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరులపై ఉందని, ఎవరైనా బాల్య వివాహాలకు సహకరించిన, జరిపించిన, ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. అనంతరం కమలాపురం మేజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సురేష్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, గ్రామ స్థాయిలో బాలల కి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసశీ గ్రామ బాలల పరిరక్షణ కమిటీని సంప్రదించాలని సూచించారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ తరపున ప్రతినిధిగా హాజరైన ప్రొటెక్షన్ అధికారి నన్నెబోయిన హరికృష్ణ ముందుగా ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారి అధ్యక్షతన, అంగన్వాడీ టీచర్ కన్వీనర్గా గ్రామ బాల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలలపై వేధింపులు, అక్రమ దత్తత వంటి సమస్యలను గ్రామస్థాయిలోనే నివారించేందుకు ఈ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని హరికృష్ణ తెలిపారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ములుగు ఆధ్వర్యంలో ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో నిలుపుదల చేసిన బాల్య వివాహాలు, రక్షించిన బాల కార్మికులు, వివిధ వేధింపుల నుంచి కాపాడిన చిన్నారుల సంఖ్యలను ఆయన వెల్లడించారు. అదే విధంగా బాలల హక్కుల పరిరక్షణ చట్టాలను, వాటిని ఉల్లంఘిస్తే చట్ట పరంగా విధించే శిక్షలను గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 1098/112 చైల్డ్ హెల్ప్ లైన్ను సంప్రదించాలని, చైల్డ్ హెల్ప్ లైన్ కి ఎలా కాల్ చేయాలి అనే విషయం పై టెస్ట్ కాల్ చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపిఓ, ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎమ్/ఆశా కార్యకర్తలు, పోలీసు సిబ్బంది, ఇతర శాఖల అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

- పాపన్న అందరికీ ఆదర్శనీయుడు
- జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి





హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి) : పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, డి ఆర్ ఓ సత్యపాల్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డపై దళిత బహుజన మైనార్టీలతో కలిసి ప్రజారాజ్యాన్ని నిర్మించారన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికీ ఆదర్శనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ, గౌడ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రీజనల్ సైన్స్ సెంటర్ను పరిశీలించిన ప్రజాప్రతి నిధులు





హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02, (ప్రజా జ్యోతి): హనుమకొండ హంటర్ రోడ్డు జూ పార్క్ సమీపంలోని రీజనల్ సైన్స్ సెంటర్ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్లోని వివిధ శాస్త్ర సాంకేతిక పరికరాలు, పనితీరును పరిశీలించి, పనిచేయని పరికరాలు, భవన సౌకర్యాలపై ఆరా తీశారు. అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. కొత్త పరికరాలు, సదుపాయాలపై రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి అధికారి డాక్టర్ శ్రీనివాస్ వివరించారు. తగిన ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం సెంటర్ ప్రాంగణంలోని ఎస్సీ, ఎస్టీ సెల్ను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి


గొర్ల కాపర్ల జిల్లా విభాగం కన్వీనర్ మూష్కే వెంకటేష్ యాదవ్



ఎల్కతుర్తి ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో గొర్ల కాపర్ల జిల్లా విభాగం కన్వీనర్ ముష్కే వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల పెంపులో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గానికి దూరంగా ఉన్న ఎల్కతుర్తి నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని అన్ని వర్గాల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. మూడు జిల్లాల కూడలి రెండు నేషనల్ హైవేల జంక్షన్ అభివృద్ధి చెందుతున్న మండల కేంద్రాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేసి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ వివిధ వర్గాల ప్రజల అభిప్రాయ స్వీకరణ చేసి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని ఎల్కతుర్తి మండలాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముష్కే కుమార్, చిదరాల వెంకటేష్, జి.తిరుపతి, పల్లెవేన విజయ, తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఎదురెదురుగా
# ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలు





**అనంతగిరి ఏప్రిల్ 02( ప్రజాజ్యోతి):** అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మర వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఇరువురికి గాయాలైన ఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నుండి లక్ష్మీపురం వెళ్తున్న బత్తుల పాపయ్య ద్విచక్ర వాహనాన్ని ఖమ్మం నుంచి కోదాడ వైపుగా వెళ్తున్న హనుమ పవన్ అతివేగంతో వచ్చి పాపయ్య బైక్ ను ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో బత్తుల పాపయ్యకు రెండు కాళ్లు చెయ్యి పూర్తిగా విరిగిపోయాయి. ఢీ కొట్టిన వాహనదారుడు హనుమ పవన్ కు కాలు చెయ్యి విరిగినట్లు సమాచారం. ఘటన జరిగిన వెంటనే స్థానికులు పోలీసులతో 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా 108 సిబ్బంది పైలెట్ సాయి, టెక్నీషియన్ రవీందర్ బాబు క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి



**మునగాల, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)** మునగాల మండల కేంద్రంలోని కంఠమహేశ్వర దేవాలయం ప్రాంగణంలో తెలంగాణ గర్వకారణమైన వీరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బహుజన నాయకులు, గౌడ కులస్తులు పాపన్న గౌడ్‌ను బహుజన రాజ్యాధికార పోరాటానికి మార్గదర్శకుడిగా అభివర్ణించారు. మొగలాయి పాలనలో జరిగిన దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడిగా ఆయనను కొనియాడారు. తెలంగాణ ప్రాంతాన్ని రక్షించడంలో ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ జీవితం యువతకు ఆదర్శమని, ఆయన చూపిన ధైర్యం, నాయకత్వం ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ప్రాసంగికమని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నారగాని వెంకయ్య (పెద్ద గౌడు నారగాని వెంకన్న) మాట్లాడుతూ, పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని తెలిపారు. సమాజంలో ఐక్యత పెంపొందించి, బహుజనుల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మామిడి శ్రీను గౌడ్, మండవ శ్రీను గౌడ్, మండవ శ్రీనివాస్ గౌడ్ (ఆర్ఎంపి), గుండు నాగేశ్వరావు గౌడ్, అమరగాని శ్రీను గౌడ్ తదితరులు పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం సందర్భంగా పాల్గొన్న వారు పాపన్న గౌడ్ జయజయధ్వానాలు చేస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు. పెద్ద సంఖ్యలో స్థానికులు, యువకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్' ఏర్పాటుకు కృషి చేయాలి

– ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు




**మునగాల ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి ):-** మునగాల మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో విద్యా అభివృద్ధిపై కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా మునగాల ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల తెలంగాణలో తొలి "తెలంగాణ పబ్లిక్ స్కూల్ ( టి పి ఎస్ )"గా రూపాంతరం చెంది విజయవంతంగా కొనసాగుతున్నదని గుర్తు చేశారు. ఈ పాఠశాలలో నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన, కార్పొరేట్ స్థాయి డిజిటల్ తరగతి గదులు, ఆధునిక సౌకర్యాలు, సెమీ-రెసిడెన్షియల్ విధానంలో ఉచిత విద్య అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మోడల్ విజయవంతం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నదని వివరించారు. ఈ నేపథ్యంలో కోదాడ నియోజకవర్గానికి సంబంధించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పాఠశాల ఏర్పాటుతో మండలానికి మంచి గుర్తింపు రావడంతో పాటు, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ పాఠశాల మునగాలలో ఏర్పాటు అయ్యేలా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామసభలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఈ ప్రతిపాదనకు మద్దతు తెలుపుతూ, మండల అభివృద్ధికి దోహదపడే ఈ విద్యాసంస్థను మునగాలలోనే ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

# మోత్కూర్‌లో గ్రంథాలయ అభివృద్ధికి కొత్త ఊపిరి




**మోత్కూరు ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో గ్రంథాలయ చైర్మన్‌గా కోమటి మత్స్యగిరి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, ఇటీవల రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన ఆధునిక రీడింగ్ హాల్‌ను ప్రారంభించారు. ఈ రీడింగ్ హాల్ విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, పుస్తక ప్రియులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రంథాలయం అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని చైర్మన్ కోమటి మత్స్యగిరికి సూచించారు. మోత్కూర్ ప్రాంతంలో విద్యా వాతావరణం మెరుగుపడేందుకు ఇటువంటి సదుపాయాలు కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు మరియు పుస్తక ప్రేమికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– బిఎన్ తిమ్మాపురం సర్పంచ్: ఎడ్ల వెంకట్ రెడ్డి





**భువనగిరి, రూరల్ ఏప్రిల్ 2** (ప్రజాజ్యోతి)బిఎన్ తిమ్మాపురం గ్రామంలో ప్రభుత్వం,ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన – ప్రగతి పాలనలో భాగంగా గ్రామంలో,సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ,సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం,పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డు,దారులకు సన్నబియ్యం పథకం ఎంతో మంచి పథకమని,వాటితో పాటుగా గృహజ్యోతి క్రింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇస్తుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,500 లకే గ్యాస్, పథకం,రైతు భరోసా మహిళా సంఘాలకు 0వడ్డీ క్రింద రుణాలు,మహిళలకు ఇందిరమ్మ చీరలు,లాంటి ఎన్నో మంచి సంక్షేమ పథకాల కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజాలందరం అండగా ఉండాలని,ప్రజా సంక్షేమ పతకాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. రాబోవు,రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం కొత్త పింఛన్లు మరియు రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కుటుంబ భీమా క్రింద కుటుంబ పెద్ద చనిపోతే ఆ కుటుంబానికి అండగా 5,00,000 రూపాయలు అందించే,కార్యక్రమం అమలు చేయబోతుందని అన్నారు. మన గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున త్వరలో కుక్క లను పట్టించే కార్యక్రమం చేపడతామని,రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో మంచి నీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే తక్షణమే పరిష్కరించే విదంగా కృషి చేస్తానని అన్నారు. మిగిలిన వారు,ఎవరైనా మనగ్రామంలో అర్హులు ఎవరైనా,ఉంటే,రేషన్ కార్డులు,ఉచిత విద్యుత్, ఆయుష్మాన్ భారత్ క్రింద ఉచిత ఆరోగ్యాభిమా పథకాలు,అన్ని సంక్షేమ పథకాలు అప్లై చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ,పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ గారు,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ కారోబర్, ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామ పంచాయతీ సిబ్బంది, హై స్కూల్ – ప్రయిమరి స్కూల్ టీచర్లు,అంగన్వాడీ టీచర్లు, ఏ ఎన్ ఎం,ఆశ కార్య కర్తలు, మహిళ సంగం సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి
# సహకరించాలని ఎంపీడీవో సర్పంచ్‌కి వినతి

– భీమ్ ఆర్మీ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ వడ్డేపల్లి నాగరాజు




**నార్కట్ పల్లి, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజా పాలన గ్రామసభ సందర్భంగా భీమ్ ఆర్మీఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ గ్రామంలోని నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో ఉమేష్ కుమార్, సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. పట్టణంలో నీ మునుగోడు రోడ్డు, బస్టాండ్ సెంటర్, నల్గొండ రోడ్డు, అమ్మనబోలు రోడ్డు, ప్రధాన కూడలిలో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని, ఈనెల ఐదవ తారీఖున జరగబోవు జగ్జీవన్ రావు జయంతి, 11 వ తారీకు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి, 14 వ తారీఖున అంబేద్కర్ జయంతి నీ అధికారికంగా ప్రకటించాలని నాగరాజుతెలిపారు. గత మూడు సంవత్సరాలుగా పట్టణంలో ఓటు పనులు నిర్లక్ష్యం వలన దాదాపు 6 మంది చనిపోయారని తెలిపారు. పట్టణంలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని, పశువుల సంత డ తై బజార్ ( కూరగాయల అంగడి ) సంతలో కనీస వసతులు కల్పించాలని, ప్రతి శుక్రవారం నిర్వహించే పశువుల సంత, ప్రజల కోసం నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. కూరగాయల అంగడిలో వివిధ గ్రామాల నుంచి వచ్చే వ్యాపారులు డ వినియోగదారులు కనీసం వాటర్ సౌకర్యం లేకపోవడం, మరుగుదొడ్లు, లేక మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారని, వీలైనంత తొందరగా సమస్యలు పరిష్కరించాలని, అధికారులనుకోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బోడ లింగస్వామి, బాకీ అర్జున్ మాదిగ, ముప్పిడి రవికుమార్, జిల్లా చిన్న, బోడ రాకేష్ పాల్గొన్నారు.

## స్మశాన వాటికను
# సందర్శించిన సానిటరీ ఇన్స్పెక్టర్ జాఫర్

– వెంటనే కంప చెట్లను తొలగించి పారిశుధ్య పనులు ప్రారంభిస్తాం

– స్మశాన వాటికలో అక్రమ కట్టడాలు కూల్చివేస్తామని హామీ



**భువనగిరి,ఏప్రిల్ 2** (ప్రజాజ్యోతి) భువనగిరి, పట్టణం లోని 27వ వార్డు లో, ఉన్న స్మశాన వాటికలో కంప చెట్లను, తొలగించి పారిశుధ్యపనులు, నిర్వహించి అందులో,ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని మున్సి పాలిటీ, కార్యాలయం లో బి,ఆర్,ఎస్,పార్టీ ఆధ్వ ర్యంలో మైనారిటీ నాయకులు ఎండీ నాజీమ్ వినతి పత్రం అందజేయగా వెంటనే స్పందించిన కమిషనర్ సానిటరీ,ఇన్స్పెక్టర్ ను పంపడం జరిగింది. ఈ సందర్భంగా వారు స్మశాన వాటికను సందర్శించి వెంటనే పనులు ప్రారంభం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా నాజిమ్ మాట్లాడుతు వెంటనే పనులు ప్రారంభం చేసి అక్రమ కట్టడాలను కూల్చివే స్తామని చెప్పడం జరిగిందని అన్నారు. వెంటనే పనులు ప్రారంభం చేయాలనీ ముస్లిం స్మశాన వాటికలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అలాగే కమిషనర్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# మోత్కూరులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ



**మోత్కూరు ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామసభలో ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సహాయం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతుందని అన్నారు. ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామసభల ద్వారా ప్రజల అవసరాలు నేరుగా తెలుసుకుని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం

– సర్పంచ్ ఏరిపోతల భరత్ గౌడ్



**నార్కట్ పల్లి, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి ):** ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక( మార్చి 6, 2026 నుండి జూన్ 12, 2026 వరకు ) నిర్వహిస్తున్న తొంబై తొమ్మిది రోజుల " ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా నార్కట్ పల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి పరిశుభ్రత మొదటి అడుగు అని తెలిపారు. గ్రామ ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా, పెంట కుప్పలు వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ ఎస్పీ. శరత్ చంద్ర పవర్ పాల్గొని, ప్రజలతో మమేకమై వారి అమూల్యమైన సందేశాన్ని అందజేశారు. బైకు నడిపి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గ్రామపంచాయతీ వాహనదారులు కూడా తప్పనిసరి హెల్మెట్ ధరించి, విధుల్లోకి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమేష్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ రవికుమార్, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయితరాజు యాదయ్య, వెంకటయ్య, వార్డు మెంబర్లు పత్రపాటి సైదులు, మంద ఉమా గిరి ప్రసాద్ , బోయపల్లి ధనలక్ష్మి, మంటి పెల్లి శ్రీనివాస్, మరియు ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి
# ప్రజల భాగస్వామ్యం అవసరం

– సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్



**మునగాల ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):-** మార్చి 6, 2026 నుండి జూన్ 12, 2026 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మునగాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పరిశుభ్రత మొదటి అడుగు అని తెలిపారు. గ్రామ ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా, పెంట కుప్పలు వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, డ్రైనేజీ వ్యవస్థను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. బహిరంగ విసర్జన పూర్తిగా నిలిపివేసి, ప్రతి ఇంట్లో లెట్రిన్, బాత్రూం ఏర్పాటు చేసుకోవాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే 500 జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామంలోని వ్యాపారులతో సమావేశం నిర్వహించి ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నిలిపివేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు కూరగాయలు లేదా ఇతర అవసరాల కోసం బయటకు వెళ్లేటప్పుడు తమ వెంట సంచులు తీసుకెళ్లాలని కోరారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొంటూ, బస్టాండ్ ఏర్పాటు, పబ్లిక్ టాయిలెట్లు నిర్మాణం, వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రం ఏర్పాటు వంటి పనులు త్వరలో చేపడతామని తెలిపారు. గ్రామసభలో వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు తమ శాఖలకు సంబంధించిన పథకాలు, సేవలపై అవగాహన కల్పించారు. మునగాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నల్లపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని, గ్రామంలో సుమారు 50 విద్యుత్ స్తంభాల అవసరం ఉందని విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉండి ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 72,000 రూపాయల వరకు వివిధసంక్షేమ పథకాల ద్వారా అందిస్తున్నదని వివరించారు. సీపీఎం నాయకుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలలో కొన్ని అమలవుతున్నప్పటికీ, మిగిలిన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని కోరారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు సన్న బియ్యం అందించిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, పేదల పక్షాన నిలిచే పార్టీగా అది కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల తహసీల్దార్ మరియు గ్రామ ప్రత్యేక అధికారి సరిత, గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈదారావు, శెట్టి గిరి, అక్కినపల్లి రవి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్, సీతయ్య, గడ్డం వినోద్, బంగారపు సత్యం, గుండు నాగేశ్వరరావు, గండు అంజయ్య, మట్టారెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, ఉపాధి హామీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ సిబ్బంది, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామాభివృద్ధికి తమ మద్దతు తెలిపారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి
# పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి

**నూతనకల్.. ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి స్థానిక ఎస్సై నాగరాజు అన్నారు గురువారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 316వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహావీరుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పౌర్ణమి వేళ భక్తి వైభవంగా పల్లకి సేవ





**మెండోరా: ఏప్రిల్/02 (ప్రజా జ్యోతి):** పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం పల్లకి సేవను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని సుందరంగా అలంకరించి పల్లకిలో ఆలయం చుట్టూ తీసుకువెళ్లగా భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. పల్లకి సేవలో గోవింద నామ స్మరణలతో,వేదమంత్రాల నడుమ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు స్వామివారికి హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ పల్లకి సేవ భక్తి వాతావరణాన్ని మరింత పెంచింది.

# హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ







**మెండోరా:ఏప్రిల్/02 (ప్రజాజ్యోతి):** భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. భక్తులు ఉదయం నుంచే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలలో వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు కొనసాగాయి. గ్రామ కమిటీ, ఆలయ కమిటీ, హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కొందరు భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తి గీతాలు మార్మోగుతూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# చిన్నారుల ఆరోగ్యం పై దృష్టి

## అంగన్వాడీలో పోస్ట్ కారం మెరుగుపరచాలని సూచనలు





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఏప్రిల్. 2** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై ఆశ వర్కర్ ప్రత్యేకంగా సృష్టి సాధించారు. ఆశ వర్కర్ జ్యోతి పిల్లల బరువు పరిశీలించి వారికి అందుతున్న పోస్టుకారాన్ని సమీక్షించారు ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్య అభివృద్ధికి సరైన పోస్ట్ కారం ఎంతో అవసరమని ఆమె అన్నారు. పిల్లలకు ప్రతి రోజు గుడ్లు పాలు వంటి పౌష్టికాహారం క్రమం తప్పకుండా తప్పకుండా అందించాలని జ్యోతి కోరారు చిన్నారుల శరీరిక. మానసిక ఎదుగుదలకు ఇవి ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు అంగన్వాడి టీచర్ శారద కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లల సంరక్షణలో తీసుకుపోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రంలోని పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు గ్రామస్తులు కూడా ఈ చర్యను అభినందిస్తూ పిల్లల ఆరోగ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు తరచు నిర్వహించాలని ఆమె అన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో ఘనంగా ఈఎంటీ డే వేడుకలు

## – ఒకే సంవత్సరంలో 31,977 కేసులకు సేవలు
## – ప్రాణాలను కాపాడుతున్న 108 అంబులెన్స్ సేవలు




**బాన్సువాడ, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లాలో గురువారం ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ) డే సందర్భంగా 108 అంబులెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఈఎంటీలు, పైలట్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొని తమ సేవల ప్రాముఖ్యతను వివరించారు. 24 గంటలు అందుబాటులో ఉండే 108 అంబులెన్స్ సేవలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సమానంగా ప్రజలకు ఉచిత అత్యవసర వైద్య సహాయం అందిస్తున్నాయని తెలిపారు. ప్రమాదాలు, గుండెపోటు, స్ట్రోక్, గర్భిణీ అత్యవసర పరిస్థితుల్లో వేగవంతంగా స్పందిస్తూ అనేక ప్రాణాలను కాపాడుతున్నామని పేర్కొన్నారు. ఈఎంటీలు సంఘటనా స్థలంలోనే ప్రాథమిక చికిత్స అందించి, గోల్డెన్ అవర్‌లో రోగులను స్థిరపరిచి సమీప ఆసుపత్రులకు తరలించడం ద్వారా ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని వివరించారు. వారు అత్యవసర పరిస్థితుల్లో మొదటి స్పందనకర్తలుగా నిలుస్తున్నారని తెలిపారు.జిల్లాలో గత ఒకే సంవత్సరంలో 31,977 అత్యవసర కేసులకు 108 సేవలు అందించాయి. ఇందులో ప్రమాద బాధితులు, గర్భిణీలు, గుండె మరియు స్ట్రోక్ రోగులు ప్రధానంగా లబ్ధి పొందినట్లు తెలిపారు. ఈ గణాంకాలు 108 సేవలపై ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా ఒక ఈఎంటీ మాట్లాడుతూ, “ప్రతి రోజు సేవే మా లక్ష్యం. అత్యవసర కాల్స్‌కు వెంటనే స్పందించి కొన్ని నిమిషాల్లో సంఘటనా స్థలానికి చేరుకుంటాం. గోల్డెన్ అవర్‌లో అందించే చికిత్స వల్ల అనేక ప్రాణాలను కాపాడగలుగుతున్నాం. ప్రజలు ఆలస్యం చేయకుండా వెంటనే 108కు కాల్ చేయాలి,” అని సూచించారు. ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ మాట్లాడుతూ, “నిజామాబాద్ జిల్లాలో 108 సేవలు ప్రజలకు ప్రాణాధారంగా నిలుస్తున్నాయి. ఈఎంటీలు అంకితభావంతో పనిచేస్తూ ప్రతి కాల్‌కు అత్యవసరంగా స్పందిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ 108 సేవలను వినియోగించుకోవాలి,” అని తెలిపారు. అధికారులు ఈఎంటీ సిబ్బందిని మానవతా సేవలకు ప్రతీకగా అభివర్ణిస్తూ, వారి సేవలకు గౌరవం ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# దళిత విలేకరిపై దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి







**బోధన్ ప్రజాజ్యోతి** దళిత విలేకరి మిర్జాపురం రాహుల్ పై దూషించిన వ్యక్తిపై అనగా నరేందర్ సాక్షి విలేఖరి వర్నిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘ నాయకులు డిమాండ్ చేస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ వికాస్ మహతోను అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ దళిత విలేకరి రాహుల్ను దూషించిన సాక్షి విలేఖరి నరేందర్ పై వెంటనే అట్రాసిటీ కేసు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా దళిత విలేకరి రాహుల్ మాట్లాడుతూ మీర్జాపురం రాహుల్ o/శీ. సాయన్న. హరిజనవాడ వార్డ్ నెంబర్ 16. అను నేను బోధన్ మండలనికి దళిత వర్గానికి చెందిన వ్యక్తిని. నేను 28/03/2026. తేదీన. వర్ని పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వర్ని మండల సాక్షి దినపత్రిక రిపోర్టర్ నరేందర్ మరొక రిపోర్టర్ దళిత వర్గానికి చెందిన మిర్జాపురం రాహుల్ పై అసభ్యకరమైన నీచమైన పదజాలంతో నన్ను కాల్ రికార్డింగ్ లో దూషించడం జరిగింది. సాక్షి రిపోర్టర్ నరేందర్ కు నేను ఏ కులానికి చెందిన వానినో ముందే తెలిసి ఉన్నది. నరేందర్ సాక్షి దినపత్రిక ధీమా చూసుకొని అకారణంగా ఒక దళిత రిపోర్టర్ పై గుద్ద మీద తంతా అంటూ” ‘నా అంగం సైజు’ కొలతకు నువ్వు లేవు. ‘ మాక్య లవ్ దే’ ( హిందీ పదజాలం) అని. నన్ను కాకుండా నా తల్లిని కూడా దూషించాడు. లంజా కొడుకా... నీ గుద్ద రేగింది. తంతా.. ‘కొడుతా’. ‘ బలిసిందా’. ‘బాడ్ కో ‘ రెండుసార్ల (హిందీ పదజాలం) నీ గుద్ద పగల దెంగుతా.. లంజా కొడకా.. ‘బలిసిందా కొడకా’.. “ నువ్వు నన్నెందుకు చంపుతావు అంటే. “ 100 సార్లు అంటాను రా.. నీ గుద్ద పగల కొట్టిస్తా. ... చాలా నీచమైన అసభ్యకరమైన మాటలతో నన్ను దోషించి నాకు మానసిక బాధను మానసిక వేదనను కలగజేసి నా ఆత్మ గౌరవాన్ని మనోభావాలను దెబ్బతీసే కించపరిచినాడు.నరేంద్ర దూషించిన అసభ్యకరమైన మాటలకు భరించలేక మానసిక వేదకు గురై ఆత్మహత్య చేసుకోవటానికి ప్రయత్నం చేసుకున్న... సాక్షి దినపత్రిక రిపోర్టర్ అని. నరేందర్ నన్ను ఇంతగా శరీర మానసికంగా బాధను కలగజేశారు. నరేందర్ నాపై కావాలని ద్వేషం పెంచుకొని ... “నీ వల్ల నాకు ఏమవుతది సాక్షి దినపత్రిక ధీమా చూసుకొని ఉన్న అహంకారంతో దళిత వ్యక్తి అని చూడకుండా ఉద్దేశపూర్వకంగా నీచమైన సభ్యకరమైన మాటలతో శరీర మానసిక వేదనకు గురి అయ్యేవిధంగా నన్ను దూషించినాడు. దయచేసి తమరు బోధన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పెద్ద లై నందున వర్నిసాక్షి రిపోర్టర్ నరేందర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను..వర్ని సాక్షి దినపత్రిక రిపోర్టర్ నీచ అసత్య అసభ్యకరమైన పదాలు ఉపయోగించిన కాల్ రికార్డింగ్ డివిడి రూపంలో జత చేసి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు ఉ న్నారు.

# మెండోరా మండలంలో గ్రామ సభల సందడి






**మెండోరా: ఫిబ్రవరి /02 (ప్రజా జ్యోతి):** మెండోరా మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామ సభలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలకు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భారీగా హాజరై గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.గ్రామ సభల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్య సేవలు వంటి సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మణ్ మాట్లాడుతూ, మనిషి జీవితంలో ఉద్యోగం, పెళ్లి, ఇల్లు అనే మూడు అంశాలు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఉద్యోగం ద్వారా సంపాదన, పెళ్లి ద్వారా కుటుంబ స్థాపన జరుగుతుందని, అయితే ప్రతి ఒక్కరి కల అయిన సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ‘ఇందిరమ్మ ఇల్లు’ పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.సర్పంచులు, గ్రామ కార్యదర్శులు ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితిని వివరించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నామని ప్రజలు తెలిపారు. ఈ పథకాల వల్ల తమ జీవన స్థితి మెరుగుపడిందని ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సభలు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి దోహదపడే వేదికలుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.


# బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 02. (ప్రజాజ్యోతి)** కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ “సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ధైర్యసాహసాలు, సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయం” అని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేత అని పేర్కొన్నారు. ఆయన జీవితం, సేవలు నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని పాపన్న సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ , గౌడ కుల సంఘ నాయకులు రాజా గౌడ్, వెంకట్ గౌడ్, స్వామి, శాంతయ్య, అశ్వక్, నరేష్, జీవన్, స్వప్న, సునీత, బీసీ సంఘం నాయకులు నాగరాజు, ఇతర గౌడ సంఘ నాయకులు, జిల్లా అధికారులు , పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా టీవీ ప్యానెల్ ప్రారంభం





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 02. (ప్రజాజ్యోతి)** కలెక్టర్ చొరవతో కళాశాలలో ఆధునిక సదుపాయాలు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కామారెడ్డి లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వారు రామ్ కీ ఫౌండేషన్ పరివర్తన ప్రాజెక్టు కింద విద్యార్థుల డిజిటల్ శిక్షణను అభివృద్ధి చేయడానికి రెండు 75 సెంటీమీటర్ల టీవీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక శ్రద్ధ వహించి, కళాశాలకు ఈ సదుపాయాలను సమకూర్చారు.ఇదే విధంగా, కామారెడ్డి జిల్లాలోని మొత్తం 20 జూనియర్ కళాశాలలకు 40 టీవీలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృష్ణ ఆదిత్య జిల్లాలోని 20 కళాశాలలకు అదనంగా 80 టీవీ ప్యానెల్‌లను అందజేశారు.ఈ టీవీ ప్యానెల్‌లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, డిప్యూటీ ఎమ్మార్వో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ నరేష్ గౌడ్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ పేద కుటుంబాలకు పెన్నిది: మైపాల్ యాదవ్



**నిజామాబాద్ జిల్లా ధర్పల్లి :ఏప్రిల్ /02 (ప్రజా జ్యోతి)** ధర్పల్లి లో నివాసం ఉంటున్న వంగారి శ్రీనివాస్ కు అనారోగ్యంతో చికిత్స పొందినారు వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 70 వేల రూపాయల చెక్కును ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో బాధితులకు జిల్లా బీజేపీ అధ్యక్షులు దినేష్ కులచారి ఆదేశానుసారం మేరకు 70 వేల రూపాయల చెక్కు వంగరి శ్రీనివాస్ కుటుంబానికి ధర్పల్లి మండలబిజెపి అధ్యక్షులు జీర్ర మహిపాల్ అందజేశారు వారితోపాటు జమాల్పూర్ అచ్యుత్ రాజ్, సుంచ బాలు, మచ్చ రాహుల్, ప్రభాకర్, శేఖర్, రాహుల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# బీర్కూర్ పీహెచ్‌సీలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం

## సిహెచ్ఓ రవీందర్



**బాన్సువాడ, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గర్భాశయ క్యాన్సర్ నివారణకు సంబంధించిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని సిహెచ్ఓ రవీందర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అర్హులైన బాలికలకు తల్లిదండ్రుల సహకారంతో టీకాలు అందించి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గర్భాశయ క్యాన్సర్ లక్షణాలు, నివారణ మార్గాలు, టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు ఈ టీకా అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, డాక్టర్ నరేందర్ , సి హెచ్ ఓ రవీందర్, సూపర్వైజర్స్ నరసమ్మ సుశీల ఎమ్మెల్యే హెచ్ పి ప్రీతి ఎల్ టి సి విజయ, ఏ ఎన్ ఎం సునీత తదితరులు పాల్గొన్నారుఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## దోమకొండలో 50 పడకల

# ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 02. (ప్రజాజ్యోతి)** దోమకొండ మండల కేంద్రంలో నూతనంగా మంజూరు చేయించిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కేటాయించిన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలిస్తూ, స్థానికంగా ఉన్న పలు సమస్యలను తెలుసుకున్నారు. స్థలానికి సంబంధించిన సమస్యలపై అధికారులు, స్థానిక ప్రజలతో చర్చించి, వెంటనే పరిష్కరించాల్సిన అంశాలపై సూచనలు ఇచ్చారు. ఆసుపత్రి నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, దోమకొండ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ 50 పడకల ఆసుపత్రి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అన్ని అనుమతులు పూర్తి చేసి త్వరలోనే ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ నిర్మాణంలో నాణ్యతేదీ

– డీఈకి పిర్యాదు చేసిన జెల్ల రవీందర్





**చిన్నకోడూరు, ఎప్రిల్02,(ప్రజా జ్యోతి):-** భావితరాలకు ఆదర్శంగా ఉండే పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ విషయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడటం శోచనీయమని చర్ల అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అడ్వకేట్ జెల్ల రవీందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి పది లక్షల రూపాయలతో మంజూరైన ప్రహరీ గోడ నిర్మాణం ఎస్టిమేషన్ లో తెలిపిన వివరాలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారంటు డీఈకి వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు.నిర్మాణ విషయంలో అవకతవకలకు పాల్పడుతున్నారంటూ సంబంధిత శాఖ ఏఈకి పూర్తి సమాచారం ఇచ్చిన అవేవీ పట్టించుకోకుండా నిర్మాణం కొనసాగిస్తున్నారన్నారంటు ఆరోపించారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా క్వాలిటి కంట్రోల్ పరీక్షలు నిర్వహించి అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా నాణ్యతతో కూడిన ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు.

## అభివృద్ధిని చూసి

# ఓర్వలేక అడ్డంకులు సృష్టిస్తున్నారు



**సిద్ధిపేట , ఏప్రిల్ 02 , (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆరోపించారు. గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మంచి పాలన అందించేందుకు కృషి చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేపు కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరుతో ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికకు సంబంధించిన ఫ్లెక్సీని చింపివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. దీనికి నిరసనగా రేపు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.రాజకీయ ఉనికి కోసం బీఆర్ఎస్ నాయకులు అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గత పది సంవత్సరాల పాలనలో సిద్దిపేట అభివృద్ధి పేరుతో అవినీతి జరిగిందని ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని హౌజింగ్ బోర్డు 1340 సర్వే నంబర్‌లో జరిగిన భూకబ్జాలపై విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రాబోయే రోజుల్లో ప్రజలే సరైన తీర్పు ఇస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దాస అంజయ్య, మార్క సతీష్, బిక్షపతి, అర్షద్ హుస్సేన్, వహాబ్, అజ్మత్, ఖయాజుద్దీన్, అక్బర్, విజయ్, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల

# ఆత్మగౌరవానికి ప్రతీక పాపన్న గౌడ్



**సిద్ధిపేట రూరల్ , ఏప్రిల్ 02 , (ప్రజాజ్యోతి) :** అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. గురువారం తెలంగాణ తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట పట్టణంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్సానపల్లి చౌరస్తాలో ఉన్న పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. సామాన్య ప్రజల కోసం రాజ్యాన్ని స్థాపించి, బహుజనుల గౌరవాన్ని కాపాడిన తొలి చక్రవర్తిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు.పేదలు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం పాపన్న చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు.బహుజన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, పాపన్న ఆశయాల సాధనకు మరింత కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్, బొమ్మల యాదగిరి, బిక్షపతి, ముద్దం లక్ష్మి, దాసా అంజన్న, పూజల గోపికృష్ణ, ఎర్ర మహేందర్, అర్షద్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

– సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్



**చిన్నకోడూరు, ఎప్రిల్02,(ప్రజా జ్యోతి):** విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి అనుకున్న లక్ష్యాన్ని ఆత్మ విశ్వాసంతో చేరుకోవాలని సిద్దిపేట పోలీసు కమిషనర్ రష్మి పెరుమాళ్ సూచించారు. పెద్దకోడూరు మహిళా పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టాలను గుర్తు చేసుకొని క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. ఇష్టంతో కష్టపడి చదువుకోవాలని అనుకున్న లక్ష్యాన్ని సాధించినప్పుడే తల్లిదండ్రులతో పాటు గురువులకు సంతోషంతో కూడిన గౌరవం దక్కుతుందన్నారు. ఎవరైనా వేదింపులకు గురి చేసినా, ఎక్కడైనా ఇబ్బందులు అనిపించినా వెంటనే 100 కు ఫోన్ చేయాలని సూచించారు .ఆత్మవిశ్వాసాన్ని ఆయుధంగా ఎంచుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీను, ఎస్సై చంద్రమోహన్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే విమర్శలు

– వెంకటరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారు రమేష్ గౌడ్



**తొగుట, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతీ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బిఆరెస్ నాయకులు అనవసర విమర్శలు చేస్తున్నారని తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారు రమేష్ గౌడ్ విమర్శించారు. గురువారం ఆయన వెంకట్రావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్ వంటి ఎన్నో ప్రభుత్వానికి ప్రజలు అందిస్తున్న మద్దతును చూసి తట్టుకోలేకనే బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. మిగులు రాష్ట్రంగా వున్న తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేళ్ళలో అప్పుల పాలు చేశారని, 10 సంవత్సరాలు అధికారంలో వుండి దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం ఇస్తా అని మోసం చేసిన బిఆర్ఎస్ నాయకులు 100 ఎలకలు తిన్న పిల్లి తీర్థయాత్ర చేసినట్టు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రజా సంక్షేమాన్ని ఓర్వలేకే దుష్ప్రచారం చేస్తున్నారని, గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, తలాపున మల్లన్న సాగర్ వున్న ఉప కాలువలు నిర్మించడంలో విఫలం అయిన వారు నేడు నీళ్ల గురించి మాట్లాడుతూ వుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు వుందన్నారు. ప్రజా ఆశీర్వాదం తో ఏర్పడిన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ ఎన్నికల హామీలలో ఒక్కో పథకాన్ని అమలు చేస్తూ అన్ని సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందరికి అందిస్తుర్నన్నారు. ప్రతిపక్ష నాయకులు కూడా ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్నారని, గతంలో విడతల వారిగా రుణమాఫి చేస్తే మిత్తిలకు కూడా సరిపోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలం లో రెండు లక్షల రుణమాపి అర్హులైన రైతులు అందరికీ చేసిందని, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇచ్చామన్నారు. రాబోయే రోజుల్లో కుటుంబ బీమా పథకాన్ని ప్రజలందరికీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పంది రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనమైన అనిల్, వార్డు సభ్యులు కల్లేపు భాను చందర్, యూత్ అధ్యక్షులు కల్లేపు నరేష్, నాయకులు బెజ్జనమైన రాములు, టంకరి స్వామి, పోతరాజు రవీందర్, వడ్డే నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి బేతాళ స్వామి జాతర ఉత్సవాలు

– మెదక్ జిల్లాలో రెండవ అతిపెద్ద జాతర – వేలాదిమంది జాతరకు తరలి వచ్చే అవకాశం



**అల్లాదుర్గం ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. ఎంతో ప్రసిద్ధి చెందిన బేతాళ స్వామి జాతర ఉత్సవాలు నేటి నుండి వారం రోజులపాటు జరగనున్నాయి. ఏడుపాయల జాతర తర్వాత రెండవ అతిపెద్ద జాతర అల్లాదుర్గం బేతాళ స్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. జాతరకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలే కాకుండా, కర్ణాటక, మహారాష్ట్ర నుండి కాకుండా తెలంగాణలోని పలు జిల్లాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. కోరిన కోరికలు తీర్చే బేతాళ స్వామి ని దర్శించుకొని వారి మొక్కులను భక్తులు తీర్చుకుంటారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా బేతాళ స్వామి దేవాలయాన్ని వందల ఏండ్ల క్రితం నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఎడ్లబండ్లను సుందరంగా అలంకరించి ఆలయం చుట్టూ తిప్పుతారు. బేతాళ స్వామి పై నమ్మకం, భక్తితో అల్లాదుర్గంతోపాటు, చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు పిల్లలకు బేతయ్య , బేతమ్మ, పేర్లు ఎక్కువగా పెట్టుకుంటారు. ఎంతో వైభవంగా జరిగే జాతర ఉత్సవాల లో భాగంగా 3న, పోలేరమ్మ బోనాలు, 4 పోచమ్మ దేవత బోనాలు, 5 దుర్గమ్మ దేవతకు బోనాలు, 6 శ్రీ బేతాళ స్వామి కి బోనాలు, 7 న బేతాళ స్వామికి ఎడ్ల బండ్ల ప్రదక్షణ ప్రధాన ఘట్టం, 8 భాగవతాలు,9 భజనలు, 10 వినోద కార్యక్రమాలు ,11 పాచి బండ్ల ప్రదక్షణతో జాతర వేడుకలు ముగుస్తాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. జాతరకు తరలివచ్చే వేలాదిమంది భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు, కమిటీ నిర్వాహకుల ఈ. అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. జాతర ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ రేణుక, ఎస్సై శంకర్ లు తెలిపారు.

# వడియారం గ్రామం ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలి: కలెక్టర్

- క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో,
సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలుకే గ్రామసభలు: కలెక్టర్
- ప్రజల భాగస్వామ్యం, అవసరాలను గుర్తించి, సత్వర పరిష్కారానికి అధికారులు గ్రామ బాట
- గ్రామ స్థాయిలో పాలన పారదర్శకంగా ఉండాలనే పటిష్టంగా గ్రామసభలు
- మెదక్ జిల్లాలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'(2026) గ్రామ సభలు
- జిల్లాలో ప్రశాంతంగా మొదటి రోజు గ్రామ సభలు నిర్వహణ
- రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి గ్రామసభల ప్రారంభం
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్







**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 02 :** 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా... గురువారం జిల్లాలోని చేగుంట మండలంలోని వడియారం గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్. హాజరయ్యారు.అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని, గ్రామ పంచాయతీ నివేదికను పంచాయతీ సర్పంచ్ గ్రామ సభలో చదివి వినిపించాగా, పలువురు సంక్షేమ పథకాలు పొందిన లబ్దిదారులు వారి అభిప్రాయాలను వెల్లడించారు.అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం – ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు.అలాగే వివిధ పథకాల లబ్ధిదారులు ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను తెలియజేస్తూ.. ప్రజా ప్రభుత్వంలో నిరుపేద లైన తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా గ్రామసభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ., చేగుంట మండలం వడియారం గ్రామపంచాయతీ ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని చెప్పారు. గ్రామస్తులకు ప్రభుత్వ ప్రయోజనాలను చేరువ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు.వడియారం గ్రామ పంచాయతీలో మొదటి విడతగా సుమారు 32 ఇండ్లు, నూతన రేషన్ కార్డులు 188,ఆరోగ్య శ్రీ లో 151 మందికి లబ్ధి, గృహ జ్యోతి 574 మంది లబ్ధి దారులు, రుణ మాఫీ 166 మంది రైతులకు, చేయూత పెన్షన్ ద్వారా 513 మంది, కళ్యాణ



లక్ష్మి 25 మంది కి లబ్ధి చేకూరిందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందుతాయన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఉన్న తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ప్రజలకు ,గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా ఇంద్రమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా గెజిటెడ్ అధికారుల సమక్షంలో నిర్వహిస్తున్నామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందేలా నాలుగు విడతల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి కోసం కొత్త బోరుబావుల మంజూరు వంటి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే, వేసవి దృష్ట్యా విద్యుత్ వినియోగంపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అధికారులు ఫోన్లకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని ఆదేశిస్తూ, అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ప్రత్యేక అధికారిణి హేమ భార్గవి,, సర్పంచ్ సాయికుమార్,మెడికల్ ఆఫీసర్ అనిల్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ బండారి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి,ఇన్చార్జి ఎం.పీ.ఓ, విజయపాల్ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డా. మెతుకు ఆనంద్





**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :** హనుమాన్ జయంతి సందర్భంగా వికారాబాద్ జిల్లాలో భక్తి శ్రద్ధలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా బండ బావి సమీపంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారి పల్లకిని భక్తితో మోసి తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తి, నిస్వార్థ సేవకు ప్రతీక అయిన హనుమంతుని దివ్య ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే ఆంజనేయ స్వామి ప్రతి ఒక్కరికీ బలం, ధైర్యం ప్రసాదించాలని కోరుకుంటూ వికారాబాద్ జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ధైర్యానికి ప్రతీక సమానత్వానికి చిహ్నం

– ప్రజల కోసం పోరాడిన గొప్ప స్ఫూర్తి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి :** తెలంగాణ తొలి రాజు,బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు మొగులాయి దౌర్జన్యాలను ఎదిరించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎలిఫెంట్ సర్కిల్ లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పాపన్న గౌడ్ జీవితం మనకు ఒక గొప్ప సందేశం ఇస్తుంది:"పదవి కోసం కాదు... ప్రజల కోసం పోరాడాలి!" మనం అందరం సంకల్పం చేద్దాం ప్రజల అభివృద్ధి కోసం సమానత్వం కోసం న్యాయం కోసం నిరంతరం కృషి చేద్దాం సామాన్య కుటుంబంలో జన్మించిన ఒక వ్యక్తి అన్యాయానికి ఎదురు నిలబడి రాజ్యాన్ని నిర్మించడం అంటే అది సాధారణ విషయం కాదు అది ధైర్యం ఆత్మవిశ్వాసం ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి ప్రతీక శ్రీ పాపన్న గౌడ్ అదే చేసి చూపించారని ఆయన పోరాటం కేవలం అధికారానికి కాదు అది సమానత్వానికి న్యాయానికి స్వాభిమానానికి చేసిన పోరాటం అని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కప్పర సాయి కిరణ్ గౌడ్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ ఎస్ వి కిట్టు మధుసూదన్ రెడ్డి దంతురి రాజు జెమిలా బేగం, కోయగూర బాలరాజ్ మెరుపుల బాలరాజ్ పర్వతాలు బెల్లం శ్రీను టిల్లు ముదిరాజ్ జానీ భాయ్ మనోహర్ సురేష్ జానీ రాజేష్ విజయ్ రెడ్డి శైలజ సునీత లావణ్య టిల్లు సాయి వినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

– చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

– చేవెళ్ల మున్సిపల్‌లో ప్రగతి ప్రణాళిక వార్డు సభలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చేవెళ్ల ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన "ప్రగతి--ప్రణాళిక 99 రోజుల" కార్యక్రమంలో భాగంగా జరిగిన మున్సిపల్ వార్డు సభలో మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి ఎమ్మెల్యే యాదయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరయ్యాయని, రెండో విడతలో మరో 3,500 మందికి ఇళ్లు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాలతో గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా మారుతున్నాయని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పింఛన్లు, రేషన్ కార్డులు వంటి పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, కౌన్సిలర్లు, శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, మంగలి కళ్యాణ యాదగిరి, మనీషా అనంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ లియకత్ వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# పేదవాడి సొంతింటి కళా నెరవేరింది





- ఇంటి స్థలం లేని పేదలకు ప్రభుత్వ స్థలం ఇస్తాం
- అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- 99 రోజుల ప్రణాళికతో ప్రజల వద్దకే అధికారులు
- గృహ జ్యోతి,మహాలక్ష్మి పథకాలు అద్భుతం
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పేదల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఎంతో ఆదరణ పొందాలని తాండూర్ ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథలాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తు చేశారు.ప్రజా పాలనబిప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలో సర్పంచ్ జన్నె సుజన అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ హర్ష చౌదరిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు సంవత్సరాల మూడు నెలల ప్రజా ప్రభుత్వ పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ ఫథకాలు ప్రవేశపెట్టి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. ఇట్టి నివేదికను గ్రామ సభలలో ప్రజల ముందు పెట్టె విదంగా ప్రణాళిక చేసిన ప్రజా ప్రభుత్వమని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందించాలనే ద్రుడ సంకల్పంతో ముందుకు వెళుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రజలకు మరింతగా సేవ చేయాలనే ముఖ్య ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నెల మార్చి 6 నుండి జూన్ 02 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక. అనే పేరుతో 99 రోజుల కార్యక్రమానికి కార్యచరణ రూపొందించిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే అరుదైన కార్యక్రమం అని చెప్పారు. ఊరు వాడ నుండి రాష్ట్రస్థాయి సెక్రటేరియట్ వరకు ప్రతి అధికారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రత, అభివృద్ధిపై పక్కా ప్రణాళిక రూపకల్పన, పాలనలో ప్రజలను భాగస్వామ్యం చేయడం, ప్రజల అవసరాలను గుర్తించడం వాటిని పరిష్కరించడం శరవేగంగా జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా సంక్షేమ,అభివృద్ధి రెండు కూడా జోడెద్దుల వలె తెలంగాణ రాష్ట్రంలో పాలనా వ్యవస్థ కొనసాగుతుందని చెప్పడానికి గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం అన్నారు.ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 290 కోట్ల మంది మహిళలు ప్రయాణించి, పదివేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని ధీమా వ్యక్తం చేశారు.అదేవిధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ. 500 కే సబ్సిడీపైగ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, రేషన్ కార్డు ఉన్న అందరికి కూడ ఉచితంగా సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, మహిళా సాధికారిక పై వడ్డీ లేని రుణాలు బ్యాంకు లింకేజీ, రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు ఇలా ఏ సంక్షేమ పథకం తీసుకున్న ప్రజల ఆనందమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అదేవిధంగా తాండూర్ నియోజవర్గంలో రవాణా,విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపడడమే ధ్యేయంగా ప్రణాళిక సిద్ధం చేశానని చెప్పారు. గ్రామ స్థాయిలో సర్పంచ్‌లు, కౌన్సిలర్స్ అందరూ కూడ ప్రజలకు సేవలందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ సుధీర్ చౌదరి,తాండూరు ఆర్డీవో అనిత, మండల స్పెషల్ ఆఫీసర్ ఎం ఏ సత్తార్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, మండల పార్టీ ప్రెసిడెంట్ నాగప్పతో పాటు అన్ని శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎన్‌జిఆర్ఐ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి







**ఉప్పల్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి :** హనుమాన్ జయంతి సందర్భంగా ఎన్‌జిఆర్ఐ హబ్సిగూడ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయస్వామి ఆశిస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజల పైయి ఉండాలని ఆకాంక్షించారు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమం లో కార్యనిర్వ హణ అధికారి వెంకన్న బజారు పాండు గౌడ్ దేవాలయ కమిటీ సభ్యులు బికుమల్లా అంజయ్య గుప్తా ఈగ అంజనేయులు తుమ్మల దేవి రెడ్డి బుసం రఘునాథ్ రెడ్డి వర్కాల మదన్ గౌడ్ కడప నర్సింగ్ కిషన్ నాయక్ సంతోష్ కుమార్, రాఘవేంద్దర్, బీమ్ సేన్ కాంగ్రెస్ నాయకులు వళ్ళపు శ్రీకాంత్ యాదవ్ సుంకు శేఖర్ రెడ్డి, మంద మురళీకృష్ణ రెడ్డి సచిన్ చింటు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణ దాతలను ఘనంగా సత్కరించిన షేక్ లాల్ మహమ్మద్

– మతాలకతీతంగా వేదికైన జయప్రకాష్ నగర్ కాలనీ

– సోదర భావంతో జీవిస్తున్న హిందూ ముస్లిం సోదరులు




**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :** కుల మతాలకు అతీతంగా కాలనీవాసులందరూ ఒక పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు కుంట్లూరు జయ ప్రకాష్ నగర్ కాలనీ వేదికగా మారింది.కుల మతాలు మనుషుల మధ్య అనురాగాలు ఆప్యాయతలకు అడ్డుకావని, అందరూ కలిసి జీవిస్తేనే సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని నిరూపిస్తున్నారు జయ ప్రకాష్ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె లాల్ మహమ్మద్. ఎల్బీనగర్ నియోజకవర్గం కుంట్లూరు డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసిన ఆలయ నిర్మాణ దాతలు సుర్వి శ్రీనివాస్,సుర్వి సురేష్ లను ముస్లిం సోదరుడు ఎస్.కె లాల్ మహమ్మద్ ముస్లిం సోదరులతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా లాల్ మహమ్మద్ మాట్లాడుతూ కులాలు మతాలు వేరైనా మన అందరి శరీరంలో ప్రవహించేది రక్తమే అన్నారు. శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారు తన ఆలయాన్ని నిర్మించుకునేందుకు హిందూ సోదరులు సుర్వి శ్రీనివాస్,సుర్వి సురేష్ లను నియమించుకున్నాడన్నారు.భగవంతుడి ఆలయాన్ని నిర్మించే గొప్ప అవకాశం అందరికీ దక్కదని ఈ అదృష్టం వారికి దక్కిందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న జహంగీర్ ఉన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం





– జయప్రకాష్ నగర్ కాలనీలో భారీగా తరలివచ్చిన భక్తులు

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :** కుంట్లూరు డివిజన్ జయ ప్రకాష్ నగర్ లో పవిత్రమైన రోజు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం దాతలు,శాశ్వత ధర్మకర్త, ఎస్వి డెవలపర్స్ అండ్ ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు సుర్వి శ్రీనివాస్,సుర్వి సురేష్ ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రాతకాల పూజ, న్యాసములు, యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట, మహా పూర్ణాహుతి, సంప్రోక్షణ, వేద ఆశీర్వచనములు, తీర్థప్రసాదాలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తుల కోసం నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వి.బాబురావు, సభ్యులు ఆర్.సత్యనారాయణ, పి.రామయ్య, కే.నరసింహ, కే.రాజేష్, డి.వెంకటేష్, వి.సత్యనారాయణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, జయ ప్రకాష్ నగర్ కాలనీ అధ్యక్షులు సముద్రాల సుధాకర్, మాజీ సర్పంచ్ లు చామరాంరెడ్డి,కళ్లెం ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి,పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్లు గ్యారాల శ్రీనివాస్ గౌడ్,జోర్కా గీత శ్రీరాములు, చెల్లూరి మురళీధర్ రెడ్డి, ఓరుగంటి కొండల్ గౌడ్,సాధుల శ్రీనివాస్, జె.లక్ష్మణ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి హాజర బేగం సయ్యద్ పాషా, కాలనీ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటోను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు భారీగా తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు

మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా

**ఉప్పల్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి :** చిల్కానగర్ డివిజన్లోని నోవా బంక్వ్యాట్ హాల్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఉప్పల్ సర్దార్ సర్వాయి పాపన్న కమిటీ సభ్యులు నేర్దం భాస్కర్ గౌడ్ సత్యరాజ్ గౌడ్ లు ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ బహుజనుల ఆత్మగౌరవం కోసం పీడిత పక్షాల కోసం జీవితాంతం పోరాడిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనాన్ని భావితరాలకు అందించాలనే కేసీఆర్ ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వర్ధంతి వేడుకలనుఅధికారికంగా నిర్వహించింది నివాళులర్పించిన వారిలో కోకొండ జగన్ బాలకృష్ణ గౌడ్ జల్లి మోహన్ మాస శేఖర్ సకినాల ప్రసాద్ రవీందర్ గౌడ జ్ఞానేశ్వర్ నవీన్ గౌడ్ శ్యామ్ బాలు మొదలగు వారు పాల్గొన్నారు.





## చెన్గేష్ పూర్‌లో హనుమాన్ జన్మోత్సవ వేడుకలు

భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ


**తాండూరు ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి :** తాండూర్ మండలంలోని చెన్గేష్ పూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ జన్మోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం రోజు ఉదయం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన పల్లకి సేవ ఊరేగింపు యాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్, స్థానిక భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో భక్తి భజన కీర్తనలు పాడుతూ స్వామివారిని స్మరించుకుంటూ సాగిన ఈ యాత్రలో గ్రామంలోని కొందరు భక్తులు నిండుకుండలో తెచ్చిన నీళ్లతో పల్లకి చుట్టూరా నీళ్లతో అభిషేకించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో ఊరేగింపుగా వెళ్లిన పల్లకి సేవయాత్ర స్థానిక హనుమాన్ దేవాలయం వరకు చేరుకుంది. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణంతో పాటు స్థానిక భజన మండలి భక్తులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సభ సక్సెస్

– సమస్య ఏదైనా పరిష్కారమే లక్ష్యంగా ముందుకు

– ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం

– గ్రామ సర్పంచ్ వద్దే చెన్నప్ప





**తాండూరు ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో ప్రజా సమస్యలపై సభ నిర్వహించడం జరిగిందని గ్రామ సర్పంచ్ వద్దే చెన్నప్ప గుర్తు చేశారు.గురువారం రోజు తాండూరు మండలం అల్లాపూర్ గ్రామములో ఏర్పాటుచేసిన గ్రామసభలో సర్పంచ్ చెన్నప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం నిరంతరం పనిచేస్తుందని చెప్పారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే బాధ్యత మాపైన ఉందని చెప్పారు. 99 రోజుల ప్రణాళికలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు రానున్న వేసవిలో మంచినీటి సమస్య ఇతర మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టానని చెప్పారు. సమస్య ఏదైనా తన దృష్టికి వస్తే పరిష్కరించడం కోసం ముందుకు వెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయ వార్షికోత్సవాలాల్లో పాల్గొన్న బండారు శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్ ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి :** రామంతపూర్ ప్రధాన రహదారిపై ఉన్న శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో ఎనిమిదో వార్షికోత్సవం తొలి రోజు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి ఉద యం ఐదు గంటల నుంచే అభిషేకం కళశ ఆరాధన అమ్మవారి మూల మంత్రహోమం వంటి పూజలు భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంపొందించాయి. ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడుతూ భక్తి వాతావరణాన్ని సృష్టించాయి. ఈ పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు డివిజన్ ప్రజలందరిపై అమ్మ వారి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుం బం సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలి పారు ఈ కార్యక్రమంలో ఆచార్య పులిమామిడి నవీన్ దేవాలయ కమిటీ అధ్యక్షులు కొమిరిశెట్టి రమేష్ సభ్యులు గాదె శ్రీనివాస్ మంగు రానా ప్రతాప్ ప్రశాంత్ నిశాంత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### కొండ దేవయ్యను సన్మానించిన
## టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్రఅధ్యక్షులు మామిడి సోమయ్య



**వేములవాడ,ఏప్రిల్,2:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం మున్నూ రు కాపు సత్రం లో మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు బీసీ సాధి కారిత రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండా దేవయ్యను మామిడి సోమయ్య రాష్ట్రఅధ్యక్షులు (టి డబ్ల్యూ జె ఎఫ్) ఘనముగా సన్మానం చేశారు వేములవాడ నియోజకవర్గం కమిటీ నియమిం చిన సందర్భం గా వేములవాడ నియోజకవర్గం ఎన్నికలు జరిపి కమిటీని నియమించిన తరువా త మున్నూరు కాపుసత్రంలో బి సి ల ఐక్యత కొరకు బీసీ లకు జరుగుచున్న అన్యాయం గురిం చి నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ బీసీ లకు మున్నూరు కాపులు కు సేవ చేయుచున్న దేవన్న కు సన్మానం చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామి డి సోమయ్య అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్య క్షులు పెరుక రవి వేములవాడ నియోజకవర్గం టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు బొప్ప బిక్షపతి ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి వేణు ఉపాధ్య క్షులు అవదూత శ్రీధర్, కవ్వల సురేందర్ జాయింట్ సెక్రటరీ చింతల శ్రీనివాస్ మోటం సంజీవ్ కోశాధికారి ఎండీ సాదిక్ పాషా కార్యవర్గ సభ్యులు బొడ్ల భరత్ బాబు కొమురవెల్లి మునిష్ నరకట్ల మధు చక్రదరి దేవందర్ రాజు గొర్రె నరేశ్ నడిగట్ల బిక్షపతి సంఘ సభ్యులు పాలుగోన్నారు

### గంభీరావుపేట శ్రీ సీతారామచంద్ర
## స్వామి ఆలయ అఖండ జ్యోతికి ప్రత్యేక గుర్తింపు



**గంభీరావుపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో చాళుక్యుల కాలం నుండి సుమారు 700--సంవత్సరాలుగా నిరంతరాయంగా వెలుగుతున్న అఖండ జ్యోతి (నందా దీపం) కు గురువారం రోజున విశిష్ట గుర్తింపు లభించింది. భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో అరుదైన విశేషంగా నిలిచిన ఈ పవిత్ర జ్యోతి, నిజాం కాలం నుండి నేటి వరకు ఎప్పుడూ ఆరిపోకుండా వెలుగుతుండటం గ్రామ ప్రజల అచంచల భక్తి, సంప్రదాయ పరిరక్షణ, మరియు ఆధ్యాత్మిక నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ జ్యోతి గ్రామానికి ఐశ్వర్యం, సుభిక్షం, ధాన్యసమృద్ధి ప్రసాదిస్తుందని స్థానిక భక్తులు గాఢ విశ్వాసంతో భావిస్తున్నారు. గ్రామస్తులు నిత్యం ఇంధనం సమకూర్చి ఈ పవిత్ర జ్యోతిని కొనసాగిస్తూ రావడం ఒక అరుదైన సామూహిక ఆధ్యాత్మిక సేవగా గుర్తించబడింది. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ విశిష్ట అఖండ జ్యోతి పరంపరను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రత్యేక రికార్డుగా గుర్తించింది. ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండర్ చైర్మన్ డా. చింతపట్ల వేంకటా చారి మరియు డా. టి.వి. అశోక్ కుమార్ తిరునగరి గారి చేతుల మీదుగా ఆలయ ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు సర్టిఫికేట్ సగర్వంగా ప్రదానం చేశారు. ఈ గుర్తింపు గంభీరావుపేట గ్రామ ఆధ్యాత్మిక వైభవాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత వెలుగులోకి తీసుకురానుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మల్లు గారి నర్సాగౌడ్, కలకుంట్ల కిషన్ రావు, అక్కపల్లి బాలయ్య, చేపూరి కిషన్ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించకపోవడం పట్ల నిరసన




**చొప్పదండి, ఏప్రిల్ 2 ( ప్రజాజ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా 14 వార్డులో గురువారం ఏర్పాటు చేసిన సభలపై, మున్సిపల్ అధికారుల తీరుపై పట్టణ బిజెపి నాయకుడు శివకృష్ణ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఫోటోలు పెట్టి స్థానిక ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫోటో పెట్టకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారుల తీరును ఆయన తప్పు పట్టారు. చొప్పదండి మున్సిపల్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అధిక శాతంలో నిధులు అందిస్తుందని, పట్టణ అభివృద్ధి కోసం వందల కోట్లు నిధులు అందించింది కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలు, అభివృద్ధి కోసం నిధులు చొప్పదండి మున్సిపల్ కి అవసరమైనప్పుడు కేవలం ముఖ్యమంత్రి ఫోటో పెట్టి, ఎమ్మెల్యే ఫోటో పెట్టి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి ఫోటో పెట్టకపోవడం సరికాదన్నారు. మున్సిపల్ లో బిజెపి ముగ్గురు కౌన్సిలర్ లు ఉన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఫోటో కచ్చితంగా ఉండేవిధంగా అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మున్సిపల్ అధికారులు బండి సంజయ్ హోదాకు తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని, కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో జరుగుతున్న కార్యక్రమాల్లో కచ్చితంగా ఫోటో పెట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## గ్రామ సభల్లో ప్రజా సమస్యల పరిష్కారం

– ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**శంకరపట్నం,ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లొ 27గ్రామపంచాయతీలో గ్రామసభలు తెలంగాణలో గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడంప్రారంభమయ్యాయి. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామసభలు జరుగుతున్నాయి. గ్రామాభివృద్ధికి అవసరమైన విధానాలను రూపొందించడంలో కీలకపాత్ర వహించే గ్రామసభ, గ్రామ పంచాయతీ వార్షిక బడ్జెట్ మరియు ఆడిట్ నివేదికలను పరిగణనలోకి తీసుకుంటుంది గ్రామసభల్లో ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారి నుంచి అర్జీలు స్వీకరించటంతో పాటు ప్రజలతో నేరుగా మాట్లాడి క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారుల హాజరవుతారు గ్రామ సభలో ప్రభుత్వ పథకాలపై సమీక్ష లబ్ధిదారుల వివరాలు ప్రజల అభిప్రాయాలు స్వీకరించడం జరుగుతుంది. అలాగే ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలైన రైతు భరోసా రైతు బీమా ఇందిరమ్మ ఇల్లు మహాలక్ష్మి గృహజ్యోతి వంటి పథకాలను వివరించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

### మోహినీకుంట గ్రామంలో
## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




**ముస్తాబాద్, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి ):** మోహినీకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండి లక్ష్మీపతి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు చెక్కులను అందజేసి వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

### ప్రారంభమైన తెలంగాణ
## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు

తెలంగాణ పథకాలు దేశానికే రోల్ మోడల్: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,ఏప్రిల్,2:ప్రజాజ్యోతి** వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తోందని, తెలంగాణ రాష్ట్రం నేడు దేశానికే రోల్ మోడల్గా మారిందని కొనియాడారు. జూన్ 2 నుండి రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల జీవిత బీమా కల్పించనున్నట్లు ఆయన ప్రకటించారు. గత పదేళ్లలో నిలిచిపోయిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియను పునరుద్ధరించామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మరియు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. స్థానిక సమస్యలపై స్పందిస్తూ.. చెక్కపల్లి కంచు కుంటలోకి రెండు రోజుల్లో నీరు విడుదల చేస్తామని, అలాగే చెక్కపల్లి-వట్టేముల రోడ్డు నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసు కుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు తదితరులు పాలుగోన్నారు

### సిరిసిల్ల చెస్ రద్దుకు
## వ్యతిరేకంగా గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం

– చెస్ విద్యుత్ సంస్థ కొనసాగించాలి



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 2( ప్రజా జ్యోతి)**ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి, తిమ్మాపూర్ ,గుండారం ,రాజన్నపేట ,గ్రామాలు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో గురువారం నిర్వహించిన గ్రామసభల్లో కీలక తీర్మానాన్ని ఆమోదించబడింది. సమావేశంలో రైతులు, యువకులు, మహిళలు సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ లిమిటెడ్ విద్యుత్ ప్రజా పంపిణీ సంస్థ రద్దు చేయకూడదని గత 50 సంవత్సరాల నుంచి అన్ని గ్రామాల ప్రజలకు సేవలందిస్తున్న భారతదేశంలోని అత్యధిక గృహ కలెక్షన్లు మోటార్ పంప్ సెట్ ను కలిగిన సంస్థను రద్దు చేయకూడదని గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. దీని ద్వారా రైతులు మెరుగైన నాణ్యత గల సేవలను కోల్పోతామని పరస్పర సహకార సంస్థగా ఏర్పడి ప్రజలకు చేరువగా ఉందని దీన్ని విలీనం చేయకూడదని ముక్తకంఠంతో గ్రామసభల్లో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులు ,ఉపసర్పంచ్లు ,పాలకవర్గ సభ్యులు వివిధ కులాల పెద్దలు, యువతులు, మహిళా సంఘాలు, నాయకులు ప్రజాప్రతితులు పాల్గొన్నారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ ఈ తీర్మానం ఆమోదించడం విశేషంగా నిలిచింది.

## సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన గ్రామసభలు

– అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం
– ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం
– ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర ఏప్రిల్ 02:(ప్రజా జ్యోతి)** గ్రామాల్లో ఉన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ప్రభుత్వం గ్రామాల్లో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక గ్రామ సభలను నిర్వహిస్తోందని గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం మధురానగర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి ఎమ్మెల్యే సత్యం ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తున్నట్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచితంగా సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు, మరో 3500 ఇండ్లు రానున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, ముక్కిపోయిన దొడ్డు బియ్యం ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రానున్న రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వేముల భాస్కర్, ఎంపీడీవో రాము,ఉప సర్పంచ్ తూం రాజు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల భాగస్వామ్యంతో
## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలి

– పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
– 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాలతో గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం
– 15వ ఆర్థిక సంఘం నిధుల సమర్థ వినియోగంపై దృష్టి
– గ్రామసభల ద్వారా ప్రజాభిప్రాయాల సేకరణ, అభివృద్ధికి ప్రాధాన్యం



**రామగిరి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :** ప్రజల భాగస్వామ్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' పేరిట 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, వైద్య సేవల విస్తరణ, రోడ్డు భద్రతపై అవగాహన, వ్యవసాయ అభివృద్ధి, మహిళా సంక్షేమం వంటి కీలక రంగాల్లో సమగ్ర చర్యలు చేపట్టనున్నట్టు వివరించారు. గ్రామ స్థాయిలో ఈ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిలో ప్రజల పాత్ర కీలకమని కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించి వాటిని ప్రభుత్వానికి చేరవేస్తామని చెప్పారు. గ్రామ సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల ప్రణాళికలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని సూచించారు. గ్రామసభల ద్వారా స్థానిక అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా డిసెంబర్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత కొత్త పాలకవర్గాలు ఏర్పడిన నేపథ్యంలో, గ్రామాభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘానికి సంబంధించిన పెండింగ్ నిధులు ప్రభుత్వం విడుదల చేసినందున, అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకుని గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఇప్పటివరకు గ్రామంలో చేపట్టిన పనులు, భవిష్యత్ కార్యాచరణపై గ్రామసభలో సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. మొత్తంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు అయితేనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి, మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్, పి ఆర్ ఏఈ వరలక్ష్మి తో పాటు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మంచినీటి
## కుళాయి ద్వారా కలుషిత నీరు




**చొప్పదండి, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి):** చొప్పదండి పట్టణం గణేశ్ నగర్ లో మున్సిపాలిటీ సిబ్బంది గురువారం మంచినీటి కుళాయి ద్వారా కలుషిత నీటిని సరఫరా చేశారని ఆ కాలనీవాసులు చెప్పారు. నీరు పసుపు వర్ణంలో ఉన్నాయని, ఈ నీటిని తాగితే ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. వేసవికాలం మధ్యస్థ దశకు చేరుకుందని ఇప్పుడే కుళాయి నీటి పరిస్థితి ఇలా ఉంటే రాబోయే రెండు నెలలు ఇంకా ఏ విధంగా సరఫరా చేస్తారోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నీరు తాగితే అనారోగ్యాల పాలై హాస్పిటల్లో చేరడం ఖాయమని వాపోయారు. ఇప్పటికైనా మంచినీటి సరఫరా సక్రమంగా నిర్వహించాలని బిఆర్ఎస్ నాయకుడు కొక్కుల రామ్మోహన్ కోరారు.

### అంగన్వాడి పిల్లలకు
## స్కూల్ యూనిఫాంలు అందజేత



**చొప్పదండి, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో ప్రజాపాలన- ప్రగతి ప్రణాలిక కార్యక్రమంలో భాగంగా గురువారం అంగన్వాడి పిల్లలకు సర్పంచ్ ఆనంద్ స్కూల్ యూనిఫామ్ లు అందజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల వరకు పిల్లలను అంగన్వాడీలోనే చేర్పించాలని కోరారు. ఆటపాటతో కూడిన విద్య ఉంటుందని చెప్పారు. వైద్యాధికారి డాక్టర్ అరుణ, ఉప సర్పంచ్ రమణారెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, ఏ వో వంశీకృష్ణ, వీఆర్వో శ్రీనివాస్, హెచ్ఎంలు శ్రీనివాస్, వీరేశం, ఏఎన్ఎం లలిత, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, వివోఏలు పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డిపేటలో సర్దార్
## సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

ఉపాధ్యక్షుడు కోల నారాయణ గౌడ్




**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో మండల గౌడ సంక్షేమ సంఘం కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని మండల ఉపాధ్యక్షుడు కోల నారా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి పందిర్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బలహీనవ వర్గాల వారికి కృషికి రాజ్యాధికార పోరాటానికి నేటికీ స్ఫూర్తినియ్యమని ఈ సందర్భంగా అన్నారు .పందిళ్ళ లింగంగౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా 300 సంవత్సరాల క్రితమే బీసీ రాజ్యాధికారం నెలకొల్పాడు మహనీయునికి నీరాజనాల అర్పిద్దాం ఈ కార్యక్రమంలో ఆశాలు గౌడ్, పరశురాములు గౌడ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోఎస్ అధ్యక్షుడికి ఘన సన్మానం

**వేములవాడ,ఏప్రిల్,02:ప్రజాజ్యోతి.** టీఎన్జీవోఎస్ కేంద్ర సంఘ అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మారం జగదీశ్వర్ అన్న ను రాజన్న సిరిసిల్ల జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ పక్షాన ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీఎన్జీవో సంఘం కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర నిర్మాణంలో ఉద్యోగుల భాగస్వామ్యాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, వారి హక్కులను సాధించడమే సంఘం ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా, ఉద్యోగుల సమస్యలపై రాజీపడకుండా పోరాడతామని చెప్పారుఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ ఎలుసాని ప్రవీణ్ కుమార్, కార్యదర్శి గాజుల సుదర్శనం, సహా అధ్యక్షులు మెట్ట శ్రీకాంత్, కోశాధికారి మహమ్మద్ రియాజ్ పాషా, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగినది.



### సైబర్ కేసులో మరో

# ముగ్గురు బ్యాంకు ఉద్యోగులు అరెస్ట్

- రిమాండ్‌కు తరలించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్



**సత్తుపల్లి ఏప్రియల్02(ప్రజా జ్యోతి)** ఇటీవల సైబర్ క్రైమ్ లో కేసులు నమోదయి, కొందరిని కొందరిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించిన తర్వాత మరో ముగ్గురికి బ్యాంకు ఉద్యోగులకు, వీరు మధ్యన లావాదేవీలు నడిచినాయి అనే సమాచారంతో ముగ్గురు బ్యాంకు ఉద్యోగులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ గురువారం వివరాలు వెల్లడించారు. మెయిన్ ముద్దాయిగా వికాస్ చౌదరి,బొప్పని నాగప్రియ వారితోపాటు సిఎస్ బి బ్యాంకు చంద్రుగొండ మేనేజర్ అఖిల్ అబ్దుల్, ఏ25 ఓర్సు కృప కస్టమర్ రిలేషన్ ఆఫీసర్ బెండలపాడు కు చెందిన వ్యక్తి, ఏ 24 మంద శ్రీ హరి బాబు కస్టమర్ రిలేషన్ ఆఫీసర్ పెనుబల్లి మండలం బయన్నగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి, ఏ 26 జుంజునూరి రాధాకృష్ణ బ్రాంచ్ మేనేజర్ ముద్దునూరు గ్రామానికి చెందిన వ్యక్తులను పట్టణ సీఐ తుమ్మలపల్లి శ్రీహరి అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. ఇంకా పరారీలో ఉన్న నేరస్థుల గురించి బృందాలను ఏర్పాటు చేసి, పరిశీలిస్తున్నారు.

# అందరి ఐక్యతతో గ్రామపంచాయతీని తీర్చిదిద్దుదాం: కాకర్ల రేవతి





**సత్తుపల్లి ఏప్రియల్02(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన... ప్రగతి ప్రణాళికలో భాగంగా గంగారం గ్రామపంచాయతీలో సర్పంచ్ కాకర్ల రేవతి ఆధ్వర్యంలో గ్రామసభను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డ్ సభ్యులు గ్రామస్తులు హాజరైనారు. గ్రామ అభివృద్ధికి చర్చించుకుంటూ,ఆయా సంబంధించిన శాఖల అధికారులు సలహాలు సూచనలు,గ్రామ అభివృద్ధి ని తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు, డ్రైనేజీలు, సిసి రోడ్లు,కొత్త రేషన్ కార్డులు 180, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఉచిత విద్యుత్,సన్న బియ్యం వంటివి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని,జూన్ 2వ తారీఖు నుండి కొత్త పెన్షన్ రూ..4వేలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదని, ప్రతి పథకం లబ్ధిదారుడికి అందే విధంగా చూడాలని, అలాగే గంగారం అభివృద్ధి ప్రదాత సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ వైస్ ఎంపీపీ,దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారు తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆదర్శంగా చేయాలనే లక్ష్యంతో ఉన్నారని, గ్రామంలో 100% సిసి రోడ్లు, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు ,పిల్లలు మంచిగా చదువుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని, బాల్యవివాహాలు చేయవద్దన, గ్రామంలో ప్లాస్టిక్ నిషేధించాలని గ్రామం పెద్దలు గ్రామస్తులు ఐక్యంగా ఉండి గ్రామాభివృద్ధికి సహకరిస్తే, ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ప్రతి ఇంటికి సంక్షేమ పథకం

# అందించటమే నా లక్ష్యం

- నా కర్తవ్యం ఎమ్మెల్యే రాగమయి
- గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే, రెహనా కమల్





**సత్తుపల్లి ఏప్రియల్02(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ..ప్రగతి ప్రణాళిక లో భాగంగా మున్సిపల్ కమిషనర్ నరసింహ ఆధ్వర్యంలో పట్టణంలోని వార్డులలో గ్రామసభలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ 10,11 వార్డులలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామసభల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని, అధికారులు ప్రజాప్రతినిధులు అక్కడే ఉంటారు కాబట్టి,సమస్య పరిష్కరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారని, ప్రతి నిరుపేద లబ్ధి పొందాలి, అభివృద్ధి చెందాలి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రజలకు వివరించారు. గృహ జ్యోతి,మహాలక్ష్మి, కళ్యాణ లక్ష్మి,ఇందిరమ్మ ఇండ్లు ఇలాంటి కార్యక్రమాలు నిరుపేదలకు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతున్నాయని, ఇంకా లబ్ధి పొందని వాళు ్ ఉంటే, అర్హత కలిగి ఉంటే కచ్చితంగా వాళ్లకు అందిస్తామని,అభివృద్ధి పనులను, ఇచ్చిన దరఖాస్తులను స్వయంగా ఆమె దగ్గరుండి పరిశీలించారు. అందరికీ అండగా నేనున్నాను,ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించటమే నా కర్తవ్యం, నా లక్ష్యంగా పనిచేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు,పట్టణ ప్రజల పాల్గొన్నారు.

### ప్రజలకు ఉత్తమ పాలన

# అందించడమే లక్ష్యం: పాలకవర్గం

- కొత్తూరు గ్రామంలో గ్రామ సభ




**సత్తుపల్లి ఏప్రియల్02(ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న,99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం కొత్తూరు గ్రామపంచాయతీలో సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ, గ్రామంలో చేసిన అభివృద్ధి, కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఇంకా మిగిలి ఉన్న పనులను పూర్తి చేస్తామని, ఆసరా పెన్షన్లు, ఇంకా ఎవరికైనా ఇల్లు కావాలి అంటే ఇందిర ఇండ్లు, గృహజ్యోతి పథకాలు అర్హులైన వారికి అందిస్తామని,దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. సమస్యలు లేని కొత్తూరు గ్రామంగా తీర్చిదిద్దుతామని, ప్రజలు ఏరి కోరి ఎన్నుకున్నారు కాబట్టి,వారికి ఎటువంటి సమస్యలు లేకుండా ఉత్తమ కొత్తూరు గ్రామంగా, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అండదండలతో, అభివృద్ధిలో ముందు ఉంచుతామని,గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ దయాక పద్మ, వార్డు సభ్యులు మేకల సతీష్ రెడ్డి, దేశి రెడ్డి సౌజన్య, కూరపాటి శ్యామల, కోలిక పోగు రాధా, ఇటుకల గోపి, తొగర్త రంగమ్మ, పెద్దిరెడ్డి పురుషోత్తం, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### సమస్యలు లేని

# వార్డుగా తీర్చిదిద్దుతాను: నసీమా షరీఫ్




**సత్తుపల్లి ఏప్రియల్02(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, మునిసిపల్ చైర్పర్సన్ రేహానా కమల్, మున్సిపల్ కమిషనర్ నరసింహ సూచనల మేరకు గురువారం 7వ వార్డు రాజీవ్ నగర్ నందు గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు కౌన్సిలర్ నసీమా షరీఫ్ అధ్యక్షతన లో మున్సిపల్ టిపిఓ శ్రీనివాస్,వార్డ్ ఇంచార్జ్ అమ్మాజీ హాజరైనారు. ఈ సందర్భంగా అమె మట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు లను తెలియజేసినారు. వార్డ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హతలు ఉన్నవారు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రతి ఇంటికి ఒక సంక్షేమ పథకం ఖచ్చితంగా అందించాలని, వార్డు ప్రజలకు తెలియజేశారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామారావు, సారథి, హమీద్ , సూర్య, నజీర్, అబ్దుల్లా, సురేష్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



### ఘనంగా భద్రాచలం

# బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**భద్రాచలం, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి:** భద్రాచలం బార్ అసోసియేషన్ 2026--27 సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎన్నికల అధికారులు కె. విద్యాసాగర్, శ్రీమన్నారాయణల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ శివ నాయక్, దుర్గా భవాని ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా కొడాలి శ్రీనివాసన్, ఉపాధ్యక్షుడిగా సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శిగా పూసల శ్రీనివాసాచారి, సంయుక్త కార్యదర్శిగా తాత లలిత, గేమ్స్ కార్యదర్శిగా బండి రాంప్రసాద్, లైబ్రరీ కార్యదర్శిగా పగడాల కవిత, మహిళా ప్రతినిధిగా తరుణి, సాంస్కృతిక కార్యదర్శిగా కొర్స కృష్ణార్జున, ఖజాంచిగా దన్నాన రాము బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రమణారావు, ఎం. పలివెల నరసింహారావు, గొడవర్తి నాగరాజు, పోకల కృష్ణమోహన్, సురేష్ కుమార్, రేపాక కృష్ణకుమారి, అవులూరి సత్యనారాయణ, కె. ప్రకాష్, ఏవి కృష్ణప్రసాద్ తదితరులు, అలాగే సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్ మాట్లాడుతూ బెంచ్--బార్ మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంతో పాటు మొబైల్ కోర్టు వ్యవస్థను మెరుగుపరచడం, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఎన్నికల అధికారులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

### ఆదర్శ జీవితాలకు

# మార్క్సిస్టు కార్యాలయాలే దేవాలయాలు

- ఆదర్శ వివాహాలకు ప్రభుత్వం ప్రోత్సాహకం పెంచాలి - సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి నర్సారెడ్డి






**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 2 , ప్రజాజ్యోతి,** కులాంతర వివాహాలను చేసుకుని ఆదర్శవంతంగా జీవించాలి అనుకునే వారికి కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కార్యాలయాలు దేవాలయాలని కులాంతర వివాహాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక చంద్రరావు భవనంలో ఎట్టపాక మండలానికి చెందిన గొల్ల నవీన్ మేడిపల్లి కేశవి ల ఆదర్శ వివాహానికి నర్సారెడ్డి ఆచార్యులుగా వ్యవహరించి వివాహ వేడుకలను జరిపించారు. ఈ సందర్భంగా ఏం బి నర్సారెడ్డి మాట్లాడుతూ ఆదర్శ వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకం వెంటనే విడుదల చేయడంతో పాటు ఆ మొత్తాన్ని సైతం పెంచాలని కోరారు. కుల రహిత సమాజ స్థాపన కోసం ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సిపిఐ ఎం కార్యాలయంలో ఎన్నో ఏళ్లగా కులాంతర ఆదర్శ వివాహాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మార్క్సిస్టు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఎంతోమంది కులాంతర వివాహాలను చేసుకుని సమాజంలో ఆదర్శంగా జీవిస్తున్నారని అన్నారు. గొల్ల నవీన్ మేడిపల్లి కేశవి ఇరువురు ఆదర్శ వివాహం చేసుకునేందుకు సిద్ధపడి సిపిఐ ఎం కార్యాలయాన్ని వేదికగా ఎంచుకోవడం అభినందనీయమని వారు ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఇరువురి కుటుంబ పెద్దలతో మాట్లాడి వారిని ఒప్పించి ఈ వివాహ వేడుకలను నిర్వహిస్తున్నామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ వివాహ వేడుక సైతం మూడ విశ్వాసాలకు భిన్నంగా ఒకరిపై ఒకరికి నమ్మకం విశ్వాసం పెంపొందించే విధంగా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తున్నామని అన్నారు. వివాహ వేడుకల పేరుతో ఆడంబర ఖర్చులను తగ్గించే విధంగా మార్క్సిస్టు పార్టీ ఆదర్శ వివాహాలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంబేద్కర్ కలలు కన్నా కుల రహిత సమాజం నిర్మించాలంటే ఇటువంటి ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని నర్సారెడ్డి పిలుపునిచ్చారు. ఈ వివాహ కార్యక్రమానికి ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీత లక్ష్మి అధ్యక్షత వహించగా తెలుగుదేశం పార్టీ ఇట్టపాక మండల నాయకులు చందు ఐద్వా నాయకులు నాదెండ్ల లీలావతి జీవనజ్యోతి ఉస్తేల జ్యోతి ఎం సుబ్బలక్ష్మి వై పూర్ణిమ సత్యవతి నాగలక్ష్మి అంజిబాబు సిపిఎం నాయకులు ఎం వి ఎస్ నారాయణ నకిరేకంటి నాగరాజు అజయ్ కుమార్ రామకృష్ణ రాయల రాములు మురళీకృష్ణ గోలి వెంకటేశ్వర్లు మేడిపల్లి కృష్ణ తదితరులు ఇరువురి కుటుంబ సభ్యులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

### భద్రగిరి మార్ట్ ద్వారా సేంద్రియ

# ఉత్పత్తులకు గిట్టుబాటు ధర

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్



**భద్రాచలం, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి:** సేంద్రియ వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులు తాము పండించిన వ్యవసాయ ఉత్పత్తులను ఐటిడిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్‌కు అందించి గిట్టుబాటు ధర పొందవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. సేంద్రియ పంటలు పండిస్తున్న గిరిజన రైతులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాము పండించిన ఉత్పత్తులను ఎంత మోతాదులో సరఫరా చేయగలరో ముందుగానే నిర్ణయించుకుని, మధ్య దళారులను ఆశ్రయించకుండా నేరుగా ఐటిడిఏను సంప్రదించాలని తెలిపారు. ఈ మేరకు ఐటిడిఏ కార్యాలయంలోని వ్యవసాయ విభాగ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ఉదయ్ కుమార్‌ను ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని, లేదా భద్రాచలంలోని భద్రగిరి మార్ట్‌ను ప్రత్యక్షంగా సందర్శించి తమ వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఆసక్తి గల గిరిజన రైతులు తాము పండించిన సేంద్రియ ఉత్పత్తులను భద్రగిరి మార్ట్‌కు అందించి ఆర్థికంగా లబ్ధి పొందాలని ప్రాజెక్టు అధికారి కోరారు.

### పట్టణ సభను

# బహిష్కరించిన స్థానికులు

- వార్డు కౌన్సిలర్ రాకపోవడం ఏమిటని ప్రశ్న





**ఇల్లందు, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి:** ప్రజాపాలన - పట్టణ ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా పట్టణ, మండలంలో జరిగిన పట్టణ, గ్రామ సభలు గురువారం ప్రారంభమయ్యాయి. మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో జరిగిన పట్టణ సభను స్థానికులు బహిష్కరించారు. మున్సిపల్ ఎన్నికల్లో 23వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన కొండపల్లి సరిత ఇప్పటివరకు వార్డులో కనిపించకపోవడంతో ప్రజలంతా మూకుమ్మడిగా బహిష్కరించినట్లు తెలుస్తుంది. కౌన్సిలర్ గా గెలిచి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - పట్టణ ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమానికి కౌన్సిలర్ హాజరు కాకపోవటం ఏమిటని 23వ వార్డు ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. వార్డు కౌన్సిలర్ వ్యవహార శైలిపై ఆగ్రహం, అసహనం సైతం వ్యక్తం చేశారు. తమ వార్డు కౌన్సిలర్ వస్తేనే పట్టణ సభ కొనసాగించాలని డిమాండ్ చేశారు. దీంతో ఆ వార్డులో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దింతో అక్కడి నుంచి మున్సిపల్ అధికారులు, సిబ్బంది వెనుతిరిగారు.

## ట్రాఫిక్ జంఝాటంపై పోలీసుల సర్వే

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేక క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ పర్యవేక్షణలో సైబర్ టవర్స్ పరిసరాల్లో మార్నింగ్ పీక్ అవర్‌లో చేపట్టిన ఈ మాన్యువల్ సర్వేలో విస్తుపోయే నిజాలు వెల్లడయ్యాయి. కేవలం ఒక గంట వ్యవధిలోనే రోడ్డుకు నాలుగు వైపులా కలిపి 10,138 మంది సింగిల్ రైడర్లు (వాహనంలో ఒక్కరే ప్రయాణించేవారు) ప్రయాణించగా, డబుల్ రైడర్లు కేవలం 3,584 మంది



మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. అంటే డబుల్ రైడర్ల కంటే సింగిల్ రైడర్లు 6,554 అధికంగా ఉండటం వల్ల రహదారులపై వాహనాల సంఖ్య అనూహ్యంగా పెరిగి తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లకు దారితీస్తోందని ఈ సర్వేలో స్పష్టమైంది. ఒక్కొక్కరు ఒక్కో వాహనంపై ప్రయాణించడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరగడమే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ప్రయాణికులు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ప్రయాణ సమయం వృథా కావడంతో పాటు అదనపు ఇంధన ఖర్చులు, ప్రమాదాల రిస్క్, శారీరక అలసట వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. దీనికి తోడు వాహనాల నుండి వెలువడే కార్బన్ ఉద్గారాల వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవన్నీ తెలిసినప్పటికీ, అధిక శాతం మంది ఒంటరిగా ప్రయాణించడానికే మొగ్గు చూపడం ఆశ్చర్యకరమని, ఈ ధోరణి మారాల్సిన అవసరం ఉందని పోలీసులు అభిప్రాయపడ్డారు. ఈ సర్వే కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ-ఎ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ఎస్ హెచ్‌ఓ శ్రీధర్ కుమార్, ఆర్.ఐ శ్రీకాంత్, ఎస్ఐలు టీవీ రావు, రాములు సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఐటీ ఉద్యోగులు, సాధారణ పౌరులు తమ ప్రయాణాల్లో చిన్నపాటి మార్పులు చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ రహిత సైబరాబాద్‌ను నిర్మించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## చికెన్ బంద్‌తో దిగివచ్చిన
# పౌల్ట్రీలు

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయించు కున్నట్టు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు. బంద్ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. బంద్‌ను విజయవంతం చేసినందుకు చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒక్కరోజు చికెన్ సెంటర్ల బంద్‌తో నాటు కోళ్లకు డిమాండ్ పెరిగింది. బ్రాయిలర్ కోళ్ల అమ్మకాలు లేకపోవడంతో మాంసం ప్రియులు




నాటు కోళ్లను ఎక్కువగా కొనుగోలు చేసారు. దీంతో వీరు కూడా ధరలు పెంచి అమ్మారు. నాటు కోడి రేటు ఎక్కువగా ఉంటుంది కనుక సాధారణ రోజుల్లో వీటి అమ్మకాలు తక్కువగా ఉంటాయి. నాటు కోళ్లను ఇష్టపడేవారు మాత్రమే వీటిని కొనుగోలు చేస్తారు. బంద్‌తో నాటు కోళ్ల పెంపకం దారులు వీటిని మార్కెట్‌కు తరలించారు. సాధారణ ధరకన్నా కాస్త ఎక్కువైనా కొనుగోలు చేశారు. చికెన్ సెంటర్ల బంద్‌తో మాంసం విక్రయాలు కూడా 20 నుంచి 25 శాతం పెరిగినట్టు మాంసం విక్రయదారులు తెలిపారు. బుధవారం నుంచి చికెన్ సెంటర్ల బంద్ జరుగుతున్న దృష్ట్యా ముందే మేల్కొన్న మాంసం విక్రయదారులు కాస్త ఎక్కువగానే జీవాలను కోసి ఉదయం నుంచే సిద్ధంగా ఉంచారు. చికెన్ అమ్మకాలు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా మాంసం కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది మొగ్గు చూపారు. చికెన్ సెంటర్ల బంద్‌లో భాగంగా బుధవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగిన మహా ధర్నాలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి చికెన్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు. తమ డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని నినాదాలు చేశారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసు కోవాలని, విధాన పరంగా చికెన్ ధరలు, కమీషన్ మార్జిన్ ధరలు నిర్ణయించాలని, చిల్లర చికెన్ వ్యాపారులు లేకుండా చేయాలని పౌల్ట్రీ కంపెనీలు చేస్తున్న కుట్రను అడ్డుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు.

# ఒకే నెలలో ముగ్గురు పేషెంట్లకు గర్భసంచిలోన గడ్డలను తొలగించిన గైకాలజిస్ట్ డాక్టర్ కోమ్మిని స్వర్ణకుమారి

### రాజకుమారి తల్లి పిల్లల వైద్యశాలలో మరో వైద్య అద్భుతం
### నిరుపేదలకు వరంగా మారిన డాక్టర్ కొమ్మిని స్వర్ణకుమారి

ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:
వైద్యో నారాయణో హరిః అన్న సూక్తిని నిజం చేస్తూ, ఖమ్మం నగరంలోని రాజకుమారి తల్లి పిల్లల వైద్యశాల మరో అద్భుత విజయానికి వేదికైంది. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కొమ్మిని స్వర్ణకుమారి అరుదైన శస్త్రచికిత్సలు చేస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారు. తాజాగా ఒకే నెలలో వరుసగా ముగ్గురు మహిళలకు గర్భసంచిలోని గడ్డలను విజయవంతంగా తొలగించి మృత్యువు అంచుల నుండి కాపాడారు.ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మేడదపల్లి గ్రామానికి చెందిన బండ్ల ఉప్పలమ్మ భర్త ఉపేంద్రయ్య గత కొంతకాలంగా కడుపులో తీవ్రమైన నొప్పితో బాధపడుతున్నారు.అనేక ఆసుపత్రుల చుట్టూ తిరిగినా,భారీ ఖర్చుతో కూడుకున్న ఆపరేషన్ అని



చెప్పడంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల వెనకడుగు వేశారు. చివరకు రాజకుమారి తల్లి పిల్లల వైద్యశాల లోని డాక్టర్ స్వర్ణకుమారిని సంప్రదించారు.వైద్యులు వెంటనే రక్త పరీక్షలు,స్కానింగ్ నిర్వహించగా,ఉప్పలమ్మ గర్భసంచిలో పెద్ద గడ్డలు ఉన్నట్లు నిర్ధారించారు.పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ,డాక్టర్ స్వర్ణకుమారి అత్యంత చాకచక్యంగా శస్త్రచికిత్స నిర్వహించి ఆ గడ్డలను తొలగించారు. ప్రస్తుతం రోగి క్షేమంగా ఉన్నారు.డాక్టర్ కొమ్మిని స్వర్ణకుమారి మాటల్లో..ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, "గర్భసంచిలో వచ్చే ఈ గడ్డలను వైద్య పరిభాషలో ఫైబ్రాయిడ్స్ అంటారు.ఇవి ఏ వయసులోనైనా రావచ్చు. సరైన సమయంలో గుర్తించకపోతే ప్రాణాపాయం కలిగే అవకాశం ఉంటుంది. సాధారణంగా మెట్రో నగరాల్లో ఇటువంటి ఆపరేషన్లకు రూ. 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చవుతుంది.కానీ,సామాన్యులకు, నిరుపేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో మా ఆసుపత్రిలో కేవలం రూ. 20,000 నుండి 22,000 కే (మెడిసిన్ మరియు 7 రోజుల ఆసుపత్రి ఖర్చులతో కలిపి) ఈ



ఆపరేషన్ చేస్తున్నాము" అని తెలిపారు.పేషెంట్ల కృతజ్ఞతలు తక్కువ ఖర్చుతో ప్రాణాలు కాపాడిన డాక్టర్ స్వర్ణకుమారి ని రోగులు మరియు వారి బంధువులు వేనోళ్ల కొనియాడుతున్నారు. "మా పాలిట మీరు దేవతలా కనిపించారు"



అంటూ భావోద్వేగానికి లోనయ్యారు.డాక్టర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,ఇంకా మరెందరో పేదవారికి అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.నిరుపేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్న రాజకుమారి తల్లి పిల్లల వైద్యశాల బృందాన్ని, డాక్టర్ స్వర్ణకుమారి ని పేషెంట్ తాలూకా బంధువులు అభినందించారు.

## నాణ్యతకు నమ్మకానికి శ్రీ లక్ష్మీ నారాయణ ఆయిల్ స్టోర్స్
### ఆరోగ్యాన్ని పంచిచ్చే ప్రకృతి సిద్ధమైన 'శ్రీ లక్ష్మీ నారాయణ ఆయిల్ స్టోర్స్'

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
నేటి యాంత్రిక జీవనంలో కల్తీ నూనెలతో ఆరోగ్యం దెబ్బతింటున్న తరుణంలో,విని




యోగదారులకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నూనెలను అందించడమే లక్ష్యంగా ఖమ్మం ఇంద్రనగర్‌లో శ్రీ లక్ష్మీ నారాయణ ఆయిల్ స్టోర్స్ సేవలు అందిస్తోంది. పురాతన పద్ధతిలో,ఎటువంటి రసాయనాలు లేకుండా తయారు చేసే కట్ట గానుగ (చెక్క గానుగ) నూనెలు ఇక్కడ లభించడం విశేషం.సహజ సిద్ధమైన తయారీ విధానం మా వద్ద పాతకాలపు పద్ధతిలో కట్ట గానుగను ఉపయోగించి నూనెలను తీయడం జరుగుతుంది. దీనివల్ల నూనెలోని సహజ పోషకాలు, విటమిన్లు,రుచి ఏమాత్రం కోల్పోకుండా వినియోగదారులకు అందుతాయి.

ముఖ్యంగాస్వచ్ఛమైన పల్లీ నూనె
ఆరోగ్యకరమైన నువ్వుల నూనె
సుగంధ భరిత కొబ్బరి నూనె
అందుబాటులో ఉన్నాయి.మీ కళ్ళ ముందే నూనె తయారీ
వినియోగదారుల నమ్మకానికి పెద్దపీట వేస్తూ, మీరు స్వయంగా తెచ్చుకునే దినుసులను కూడా మేము గానుగ పట్టి ఇస్తాము.మీరు తెచ్చే శనగలు,నువ్వులు,పల్లీలు,కొబ్బరి చిప్పలు, వివిధ రకాల ధాన్యాలను మా మిల్లులో నాణ్యంగా ఆడించి,తాజా నూనెను మీకు అందిస్తాము.ఇది పూర్తిగా మీ పర్యవేక్షణలో జరగడం వల్ల నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండదు.సరసమైన ధరలు –నాణ్యమైన సేవలు




మార్కెట్ ధరలతో పోల్చితే ఎంతో సరసమైన ధరలకు నాణ్యమైన నూనెలను అందించడం మా ప్రత్యేకత. సామాన్యులకు సైతం స్వచ్ఛమైన నూనెను అందుబాటులోకి తేవడమే మా ఉద్దేశం.పూజా సామాగ్రి నూనెలతో పాటు భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల పూజా సామాగ్రి కూడా మా వద్ద హోల్‌సేల్ ధరలకే లభించును. నిత్య పూజలు, శుభకార్యాలకు కావలసిన వస్తువులు ఒకే



చోట దొరకడం వినియోగదారులకు ఎంతో వెసులుబాటుగా ఉంటుంది.సంప్రదించాల్సిన వివరాలు
నాణ్యతకు మారుపేరైన మా స్టోర్స్‌ను సందర్శించి, మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

శ్రీ లక్ష్మీ నారాయణ ఆయిల్ స్టోర్స్
డోర్ నెంబర్: 15-5-16
ప్రాంతం: ఇంద్రనగర్ 2వ లైన్,ఖమ్మం.
ఫోన్ 9502136224
ఆరోగ్యమే మహాభాగ్యం – స్వచ్ఛమైన కట్ట గానుగ నూనెలను వాడండి, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండండి.

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

మొదటిపేజీ తరువాయి..

చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు. ÷స్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.



## భూభారతి పోర్టల్
# ఆవిష్కరణ

మొదటిపేజీ తరువాయి..

రెండో విడతకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మిఠాయిపల్లి పర్యటనలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ పథకంపై స్పష్టతనిచ్చారు. ఈ



నెలాఖరులోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పక్రియను ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. ఇప్పటికే మొదటి విడతలో భాగంగా నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించారు. చాలా వరకు ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తి కావచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందే వరకు ఈ పక్రియ కొనసాగుతుందని.. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకే మేలు చేకూర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఏప్రిల్ నెలాఖరులోగా రెండో విడతకు సంబంధించిన మార్గదర్శకాలు, ఎంపిక జాబితాపై అధికారులు కసరత్తు పూర్తి చేయనున్నారు. .తమ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, కోటి మంది మహిళలను 'కోటీశ్వరులుగా' తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం 'ఇంటిగ్రేటెడ్ భూభారతి' పోర్టల్‌ను ఆవిష్కరించిన ఆయన.. ఇది ప్రజలకు భూమికి సంబంధించిన అన్ని హక్కులను భద్రపరుస్తుందని వివరించారు. భూమి రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే ఈ పోర్టల్ ప్రధాన ఉద్దేశం అన్నారు.

### సమస్యలు తెలుసుకోవడమే
## గ్రామసభల లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళు ,, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని సి.ఎస్ అన్నారు. కళ్యాణ్ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతున్నాయి . సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం అందించారు. గ్రామ సభల్లో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది.

## సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు

మొదటిపేజీ తరువాయి..

సత్తుపల్లి సీఐ శ్రీహరి అరెస్టు చేశారు. ఈ కేసులో ఉడతనేని వికాస్ చౌదరి, బొప్పన నాగప్రియ, చంద్రుగొండకు చెందిన బ్యాంక్ మేనేజర్ అఖిల్ అబ్దుల్ ఇప్పటికే అరెస్టయిన సంగతి తెలిసిందే. అయితే, విచారణ సందర్భంగా తాజాగా అరెస్టయిన ముగ్గురు నిందితులు వారికి సహకరించినట్లు తేలింది. ఈ మేరకు ఓర్సు కృప, మంద శ్రీహరి బాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను సీఐ శ్రీహరి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. కాగా, రూ.549.95 కోట్లు దోచుకున్న కేసులో వీరిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులంతా అంతర్జాతీయ సైబర్ నేరస్థులతో చేతులు కలిపినట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. షేర్ మార్కెట్లలో పెట్టుబడులు, బెట్టింగ్, మ్యాట్రిమోనీ, రివార్డు పాయింట్లు, గేమింగ్, క్రిప÷-టో కరెన్సీ వంటి మోసాలకు నిందితులు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి 24 మందిపై కేసు నమోదు కాగా ఇప్పటికే చాలా మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు పోలీసులు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967